# సమస్త ప్రక్షాళనం

ధర్మం నిలబడాలి.. సత్యం గెలివాలి..

SAMASTA PRAKSHALANAM TELUGU DAILY

Editor: J Bhaskar





ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక :101 గురువారం 26-02-2026 పేజీలు : 12 వెల : 2/-


# సీఎం రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ భేటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 25:



అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యులు శంతను నారాయణ్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. బుధవారం జుబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్లోబల్ ట్రెండ్స్.. అవకాశాలపై ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి సీఎంతో శంతన్ నారాయణ్ చర్చించారు.

అలాగే గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, స్కిల్లింగ్ అండ్ రీ స్కిల్లింగ్‌కు సంబంధించిన అంశాలపై వీరిరువురు చర్చించారు. తెలంగాణను మాన్యుఫ్యాక్చరింగ్ పవర్‌గా తీర్చిదిద్దాలని, అందుకు కొన్ని ముఖ్యమైన సంస్థలను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఎకానమీపై ఏఐ రెవల్యూషన్ ప్రభావం, రాబోయే రోజుల్లో ఏఐని సమర్థవంతంగా వినియోగించుకునే అంశాలపై శంతను నారాయణ్‌తో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు మరింత సహకరించాలని ఈ సందర్భంగా శంతను నారాయణ్‌ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు..



2లో

## మోదీ నా గ్రేట్ ఫ్రెండ్

- మాది నిజమైన స్నేహ బంధం: నెతన్యాహు



## మోదీ నా సవాల్ స్వీకరించకుండా- సైలెంట్‌గా ఇజ్రాయెల్ వెళ్లిపోయారు

- అమెరికా ఒప్పందాన్ని రద్దు చేయాలని నేను సవాల్ చేశా
- కానీ మోదీ చల్లగా జారుకున్నారు
- ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ విమర్శలు



2లో

## తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయి: కుమ్మెర జాతర ఘటనపై కేటీఆర్ ఆగ్రహం

- చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్
- సమాజం తలదించుకోవాల్సిన ఘటన జరిగిందన్న కేటీఆర్
- నిందితులను కాపాడే ప్రయత్నం సిగ్గుమాలిన చర్య అన్న కేటీఆర్



2లో

## 40 దేశాల నుంచి కోళ్లు, కోడిగుడ్లపై నిషేధం విధించిన సౌదీ అరేబియా.. జాబితాలో భారత్, చైనా

- బర్డ్ ఫ్లూ తదితర కారణాలతో నిషేధం విధించిన సౌదీ
- అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాలపై పాక్షిక నిషేధం
- అంతర్జాతీయ పరిస్థితులను సమీక్షిస్తూ జాబితాను సవరిస్తామని వెల్లడి

## ప్రజారోగ్యం విషయంలో నిర్లక్ష్యం వద్దు.. అధికారులతో సమీక్షలో ఏపీ సీఎం చంద్రబాబు



2లో

- రాజమహేంద్రవరం, శ్రీకాకుళం ఘటనలపై ఆరా
- శ్రీకాకుళం డయేరియా బాధితుల్లో ఇద్దరికి సీరియస్
- మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు సీఎంకు తెలిపిన అధికారులు

## న్యాయ వ్యవస్థలో అవినీతిపై ఎన్‌సీఈఆర్‌టీ బుక్‌లో ఛాప్టర్



2లో

- సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు
- 'న్యాయ వ్యవస్థలో అవినీతి' అనే అధ్యాయాన్ని చేర్చడంపై సుప్రీం కోర్టు ఆందోళన
- న్యాయవ్యవస్థకు అపకీర్తిని తెచ్చే అవకాశాన్ని ఎవ్వరికీ ఇవ్వను
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు

## 'నా అన్వేషణ' యూట్యూబర్ అన్వేష్‌పై లుకౌట్ నోటీసులు



2లో

## కేరళ కేరళం అయింది.. మరి ఏళ్లుగా బెంగాల్ పేరు ఎందుకు మారడం లేదు?

కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చేందుకు కేంద్ర మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఈ పరిణామం పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ చర్చకు దారితీసింది. తమ రాష్ట్రం పేరును 'బంగ్లా'గా మార్చాలన్న ప్రతిపాదన ఏళ్లుగా పెండింగ్‌లో ఉండగా, కేరళకు సులువుగా అనుమతి ఇవ్వడంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మలయాళంలో రాష్ట్రాన్ని 'కేరళం' అనే పిలుస్తారు. ఈ నేపథ్యంలో తమ భాష, సాంస్కృతిక అస్తిత్వానికి అనుగుణంగా రాజ్యాంగంలోనూ పేరు మార్చాలని కోరుతూ 2024 జూన్‌లో కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ ప్రతిపాదనను పరిశీలించిన కేంద్రం, కేబినెట్‌లో ఆమోదించింది. త్వరలో పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదం పొందిన తర్వాత ఈ పేరు మార్పు అధికారికంగా అమల్లోకి వస్తుంది. మరోవైపు, పశ్చిమ బెంగాల్ పేరు మార్పు వ్యవహారం దశాబ్దాలుగా నలుగుతోంది. తమ రాష్ట్రం పేరును 'బంగ్లా'గా మార్చాలని మమతా బెనర్జీ ప్రభుత్వం 2018లో తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. అయితే, ఈ పేరు పొరుగున ఉన్న 'బంగ్లాదేశ్' పేరుతో గందరగోళానికి దారితీస్తుందని గతంలో కేంద్ర విదేశాంగ శాఖ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పుడు కేరళ ప్రతిపాదనకు ఆమోదం లభించడంతో, తమకు ఎందుకు అనుమతి ఇవ్వరంటూ కేంద్రాన్ని మమతా బెనర్జీ నిలదీస్తున్నారు. ఈ అంశంపై ఆమె కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచే అవకాశం కనిపిస్తోంది.



# మోదీ నా గ్రేట్ ఫ్రెండ్- మాది నిజమైన స్నేహ బంధం: నెతన్యాహు

రెండురోజుల పర్యటనలో భాగంగా ఇజ్రాయెల్ చేరుకున్న ప్రధాని మోదీ- పలు ద్వైపాక్షిక అంశాలపై భారత్-ఇజ్రాయెల్ ప్రధానుల మధ్య చర్చ రెండ్రోజుల పర్యటన కోసం ప్రధాని నరేంద్రమోదీ ఇజ్రాయెల్ చేరుకున్నారు. టెల్ అవీవ్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సతీసమేతంగా ఘనస్వాగతం పలికారు. ప్రోటోకాల్ పక్కనపెట్టి మరీ విమానాశ్రయానికి చేరుకున్న నెతన్యాహు మోదీని ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇజ్రాయెల్ ప్రభుత్వం ప్రధాని మోదీకి రెడ్ కార్పెట్‌తో సైనిక గౌరవ వందనం సమర్పించింది.

**ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్న మోదీ**

అనంతరం విమానాశ్రయంలో నెతన్యాహుతో మోదీ కొంత సేపు ముచ్చటించారు. అక్కడి నుంచి ఇరువురు నేతలు కారులో హోటల్‌కు వెళ్లారు. అక్కడ ఇద్దరు నేతలు కొద్దిసేపు ముచ్చటించారు. కాసేపట్లో ఇజ్రాయెల్ పార్లమెంట్‌కు మోదీ వెళ్లనున్నారు. రాత్రి 8 గంటలకు అక్కడ కీలక ఉపన్యాసం ఇవ్వనున్నారు. దీంతో ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్న భారత తొలి ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించనున్నారు.

**నా గ్రేట్ ఫ్రెండ్**

మోదీకి స్వాగతం పలికిన తర్వాత నెతన్యాహు ఎక్స్‌లో ఓ పోస్టు షేర్ చేశారు. 'ఇజ్రాయెల్ పర్యటనకు వచ్చిన నా స్నేహితుడు, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నేను, నా భార్య సారా ఘనస్వాగతం పలికాం. గతంలో 2017లో మోదీ ఇజ్రాయెల్‌ను సందర్శించారు. తర్వాత నేనూ భారత్ పర్యటనకు వెళ్లాను. అది నిజంగా అసాధారణమైనది. వ్యక్తిగత సంబంధాన్ని పంచుకుంటాం. తరచుగా మాట్లాడుకుంటాం. మా మధ్య ఉన్న స్నేహం మా రెండు దేశాల మధ్య సంబంధాలను శక్తిమంతంగా ప్రతిబింబిస్తుందని నేను నమ్ముతున్నాను.

'మేం నెస్సెట్‌లో జరిగే రిసెప్షన్‌కు హాజరవుతాం. తర్వాత జెరుసలేంలో జరిగే ఆవిష్కరణ కార్యక్రమానికి వెళ్తాం. మోదీ విందుకు ఆతిథ్యం ఇస్తాము. ఇద్దరం కలిసి రేపు యాడ్ వాషెమ్‌ను సందర్శిస్తాము. ఆపై మా బృందాలతో కలిసి మరొక సమావేశాన్ని నిర్వహిస్తాము. ఇజ్రాయెల్ -భారత్ మధ్య సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే ఆర్థిక, భద్రత, దౌత్య రంగాలలో వరుస ఒప్పందాలపై చర్చిస్తాం' అని పోస్టులో నెతన్యాహు రాసుకొచ్చారు.

ఆ తర్వాత బెన్ గురియన్ ఎయిర్‌పోర్ట్ ఇరు దేశాల ప్రధానులు ఒక ప్రైవేట్ సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలోనే మోదీని తన గ్రేట్ ఫ్రెండ్‌గా నెతన్యాహు అభివర్ణించారు.ఆయనతో షేక్‌హ్యాండ్ ఇస్తూ 'ఇది నిజమైన స్నేహ బంధం!' అని అన్నారు. దీనికి మోదీ సరదాగా నవ్వుతూ ఆయనకు హగ్ ఇచ్చారు.

కాగా, ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రవాస భారతీయులతో మోదీ ముచ్చటించనున్నారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా నెతన్యాహుతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆవిష్కరణ రంగాల్లో భాగస్వామ్యంపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వ్యవసాయం, సాంకేతికత, రక్షణ, భద్రత, వాణిజ్య అంశాల్లో ఒప్పందాలపై రెండు దేశాల బృందాలు చర్చించనున్నాయి. భారత్-ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేసే దిశగా నెతన్యాహుతో చర్చలు జరుపుతానని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# మోదీ నా సవాల్ స్వీకరించకుండా- సైలెంట్‌గా ఇజ్రాయెల్ వెళ్లిపోయారు

ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భారత్-అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని తాను సవాల్ విసిరి 24 గంటలు దాటినా మోదీ స్పందించలేదని అన్నారు. తన సవాల్ స్వీకరించలేక, మోదీ మరోసారి నిశ్శబ్దంగా ఇజ్రాయెల్ వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు.

"నరేంద్ర 'సరెండర్' మోదీ, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని నేను మీకు సవాల్ విసిరి 24 గంటలు దాటింది. కానీ మీరు మాత్రం చడీచప్పుడు లేకుండా ఇజ్రాయెల్ వెళ్లిపోయారు."

**ఎప్‌స్టీన్ ఆదేశాలు!**

"గతంలో ఒకసారి ఎప్‌స్టీన్ ఆదేశాల మేరకు మీరు ఇజ్రాయెల్‌లో ఆటపాటలతో గడిపారు. మరి ఈసారి ఎవరి ఆదేశాల మేరకు దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఒప్పందం కుదుర్చుకొని వస్తారు?" అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.

మంగళవారం భోపాల్‌లో జరిగిన కిసాన్ మహాచౌపాల్ ర్యాలీ ప్రసంగించిన రాహుల్, 'భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం తీవ్ర ఒత్తిడి మధ్య జరిగిందని ఆరోపించారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తరువాత ఆ రైతు వ్యతిరేక ఒప్పందాన్ని రద్దు చేసే ధైర్యం ప్రధాని మోదీకి ఉందా?' అని సవాల్ విసిరారు. ఈ ఒప్పందం రైతుల గుండెల్లో గుచ్చిన బాణంగా రాహుల్ అభివర్ణించారు.

**అమెరికా సుప్రీంకోర్టు తీర్పు**

ట్రంప్ తన రెండో విడత పదవీకాలంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించిన ఆర్థిక ఎజెండాకు అమెరికా సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రపంచ దేశాలపై ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని, ఆయన తన పరిధిని దాటి ఈ నిర్ణయం తీసుకున్నారని సుప్రీంకోర్టు 6-3 మెజారిటీతో తీర్పునిచ్చింది.

**కాంగ్రెస్ విమర్శలు**

కాంగ్రెస్ పార్టీ కూడా ప్రధాని మోదీని ఎప్‌స్టీన్ కేసుతో ముడిపెడుతూ తీవ్ర ఆరోపణలు చేసింది.

2014 తర్వాత భారత్-ఇజ్రాయెల్ సంబంధాల రూపకల్పనలో ఎప్‌స్టీన్ కీలక పాత్ర పోషించాడని పేర్కొంది.

"ఇజ్రాయెల్-పాలస్తీనా విషయంలో భారత్ విదేశీ విధానం ఎప్పుడూ ద్విదేశ సిద్ధాంతంపైనే ఆధారపడి ఉండేది. అయితే 'అమెరికా-ఇజ్రాయెల్ లాబీ' దశాబ్దాల నాటి మన విదేశాంగ విధానాన్ని పూర్తిగా మార్చేసింది. సామాన్య ప్రజలకు జెఫ్రీ ఎప్‌స్టీన్ ఒక పీడోఫీలియా లైంగిక నేరగాడు కావచ్చు. కానీ మోదీ ప్రభుత్వ విదేశీ విధానానికి అతడొక హీరో. చనిపోయిన తరువాత కూడా ఎప్‌స్టీన్ మోదీ ప్రభుత్వ నిర్ణయాల్లో, విధానాల్లో జీవించి ఉన్నాడు" అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా ఆరోపించారు.

**రోబో నరేంద్ర మోదీ**

"ఇటీవల ప్రధాని మోదీ తాను చిన్నతనంలో ఒక రోబోను తయారు చేశానని, దానికి మెడల్ కూడా వచ్చిందని చెప్పారు. ఇదే మాట ట్రంప్, నెతన్యాహు, ఎప్‌స్టీన్ కూడా చెబుతున్నారు. మేము 'నరేంద్ర మోదీ' అనే పేరుతో ఒక రోబో తయారు చేశాం. ఆయనే భారత ప్రధాని అని వారు అనుకుంటున్నారు." అని పవన్ ఖేరా వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటనలో ఉన్న సమయంలో కాంగ్రెస్ ఈ ఆరోపణలు చేయడం గమనార్హం.

# ప్రజారోగ్యం విషయంలో నిర్లక్ష్యం వద్దు.. అధికారులతో సమీక్షలో ఏపీ సీఎం చంద్రబాబు

ప్రజారోగ్యం విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. శ్రీకాకుళంలో విజృంభిస్తున్న డయేరియా, రాజమహేంద్రవరంలో కలకలం రేపిన కల్తీ పాల ఘటనలపై బుధవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. శ్రీకాకుళంలో డయేరియా బారిన పడి ప్రస్తుతం 76 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు సీఎంకు వివరించారు. జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని.. ఒకరికి వెంటిలేటర్‌పై, మరొకరికి డయాలసిస్ ద్వారా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా క్లీన్ డ్రింకింగ్ వాటర్ సరఫరా చేస్తున్నట్లు వివరించారు. కాగా, బాధితులకు మెరుగైన వైద్యం అందేలా స్వయంగా పర్యవేక్షించాలని సీఎం సూచించారు.

రాజమహేంద్రవరం ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. పాల శాంపిల్స్ నివేదిక రాగానే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా మున్సిపల్, వైద్యారోగ్య శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ఈ ఏడాది జులై నాటికి వెలిగొండ తొలిదశ పూర్తిచేసి మార్కాపురం జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గత పాలకుడిలా ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితమంటూ రిబ్బన్ కటింగ్లు చేసి దొంగ నాటకాలు ఆడటం తమకు చేతకాదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. వెనుకబాటుకు గురైన మార్కాపురం ప్రాంతాన్ని కొత్త జిల్లాగా ఏర్పాటు చేస్తామన్న హామీని నిలబెట్టుకున్నామని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతీ ఎకరాకూ నీరివ్వాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని వెల్లడించారు. దీనికోసం విశ్రాంత ఇంజనీర్లతో ఓ బృందాన్ని వేసి అధ్యయనం చేయిస్తామని తెలిపారు. ప్రతీ ఎకరాకూ సాగునీరు ఇచ్చే అంశంపై బ్లూ ప్రింట్ తయారు చేస్తామని అన్నారు. మార్కాపురం జిల్లా దోర్నాల మండలం గంటవాని పల్లెలో రూ.456 కోట్లతో వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రైతులతో కలిసి పనులను పరిశీలించారు.

అనంతరం మార్కాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, "గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేటు ఇచ్చారు. అరకు మొదలుకొని ప్రకాశం వరకూ మంచి విజయం అందించారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం, మదనపల్లి, పోలవరం ప్రాంతాలను జిల్లాలు చేస్తానని మాట ఇచ్చి ఇప్పుడు నిలబెట్టుకున్నాను. ఇక్కడి ప్రజలు 150 కిలోమీటర్లు ప్రయాణించి ఒంగోలు కు వెళ్లాల్సిన పని లేకుండా మార్కాపురాన్ని జిల్లా చేశాను. అన్యాయం జరిగిన మదనపల్లికి న్యాయం చేశా" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**శంకుస్థాపనతో పాటు ప్రారంభించే అవకాశం నాకే వచ్చింది**

"1996, మార్చి 5న ఈ ప్రాంతంలో నేను పర్యటించినప్పుడు ప్రజల కష్టాలు కళ్లారా చూశాను. శ్రీశైలం నుంచి నీరివ్వమని ఇక్కడి ప్రజలు నన్ను కోరారు. ఆనాడు వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించాం. భగవంతుడు మళ్లీ నాకే అవకాశం ఇచ్చాడు. వెలిగొండను పూర్తి చేసి మీ జీవితాల్లో వెలుగులు తెస్తాను. రైతులను ఆదుకుంటాం. 2014-2019లో ప్రాజెక్టు పనులు పరుగులు పెట్టించాం. ఈ ప్రాజెక్టు ద్వారా 4.35 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడమే లక్ష్యం. దీని వల్ల గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాలకే కాకుండా ఉదయగిరి, కడప జిల్లా బద్వేలుకు కూడా నీరు అందుతుంది. 2019లో మనమే అధికారంలోకి వచ్చి ఉంటే 2021లోనే ప్రాజెక్టు పూర్తి చేసి నీరిచ్చేవాళ్లం. 2019-2024 మధ్య చీకటి రోజులు వచ్చాయి.

గత ముఖ్యమంత్రి వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితమంటూ దొంగ నాటకాలు ఆడాడు. చీమకుర్తి, మార్కాపురం సభల్లో 2023లో పూర్తి చేస్తానని హామీ ఇచ్చాడు. ఉత్తుత్తి ప్రాజెక్టుకు రిబ్బన్ కటింగ్ చేశాడు. ఇలా చేయడం మోసం కాదా. నేను చేయగలిగిందే చెబుతున్నాను. వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి రూ.9081 కోట్ల నిధులు కావాలి. ఇప్పటి వరకూ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.5451 కోట్లు ఖర్చు చేశాం. భూసేకరణకు రూ.484 కోట్లు, పునరావాసానికి రూ.184 కోట్లు ఖర్చు చేశాం. రెండు దశల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రణాళిక చేశాం. ఇంకా రూ.2,540 కోట్లు ఖర్చు చేస్తే కానీ వెలిగొండ పనులు పూర్తి కావు. గడచిన 20 నెలల్లో రూ.540 కోట్లు ఖర్చు చేసి పనులు వేగంగా చేపట్టాం. రూ.456 కోట్లతో విలువైన ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేశాను. గత పాలకులు ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుకు కేవలం రూ.500 కోట్లు ఖర్చు చేసి పనులు అయిపోయాయని రైతులకు పంగ నామాలు పెట్టారు. మంచి చేసిన వారికి అండగా నిలిస్తేనే ప్రజల జీవితాలు మెరుగు అవుతాయి" అని ముఖ్యమంత్రి అన్నారు.

**రూ.1300 కోట్లతో ప్రతీ ఇంటికీ సురక్షిత తాగునీరు**

"అన్ని వర్గాలకు న్యాయం చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం. ఎక్కడ పేదలు ఉంటే అక్కడ నేను ఉంటాను. ఎన్నికల్లో చెప్పినట్టే సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పింఛన్ల కోసం ప్రతి ఏటా రూ.34 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంత మందికి తల్లికి వందనం ఇస్తున్నాం. స్త్రీ శక్తి కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. మగవారితో సమానంగా మహిళలకు అవకాశాలు రావాలని డ్వాక్రా సంఘాలు స్థాపించాను. ఈ ఏడాది లక్షమంది ఆడబిడ్డలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ కింద రైతులకు మూడు విడతల్లో రూ. 20,000 ఇస్తున్నాం. 2027లో పుష్కరాలకు ముందే పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. నల్లమల సాగర్ కు గోదావరి నీళ్లు ఇస్తాం. అది వచ్చేలోగా ఈ ఏడాది జులై నాటికి నల్లమల సాగర్ పూర్తి చేసి వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం చేస్తాం. ఈ ప్రాజెక్టు కోసం ఇంకా రూ. 2 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. గతేడాది హంద్రీనీవాపై శ్రద్ధ పెట్టాం. ఈ ఏడాది వెలిగొండ పై శ్రద్ధ పెట్టి ప్రజల జీవితాల్లో జలకళ తీసుకొస్తాం. హార్టికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్య ఇస్తున్నాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తున్నాం. సీమతో పాటు మార్కాపురం, ప్రకాశం జిల్లాలను ఉద్యాన పంటలతో అభివృద్ధి చేస్తాం. మార్కాపురాన్ని ఉద్యాన పంటలకు కేంద్రంగా తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలి. రూ.1300 కోట్లు వ్యయంతో నల్లమల సాగర్ నుంచి ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందించే బాధ్యత తీసుకుంటాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**రూ.50 కోట్లతో జిల్లా కలెక్టరేట్ నిర్మిస్తాం**

"ప్రజలకు హామీ ఇచ్చినట్టుగానే మార్కాపురాన్ని జిల్లాగా చేసి ఇక్కడి ప్రజల ఆకాంక్షల్ని నెరవేర్చాం. మార్కాపురం జిల్లాలో భూ రికార్డుల సమస్యలున్నాయి. మేము అధికారంలోకి వస్తూనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశాం. గత పాలనలో ల్యాండ్ రికార్డులన్నీ అస్తవ్యస్తం చేశారు. అడిగిన భూములు ఇవ్వకపోతే 22ఏలో పెట్టారు. సర్వే రాళ్లపై వారి ఫోటోలు వేసుకున్నారు.

మేము రాజముద్రతో పట్టదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. క్యూఆర్ కోడ్ తో భూమి రికార్డులు భద్రంగా తయారు చేయిస్తున్నాం. ఎవరైనా తప్పు రికార్డులు చేస్తే తాట తీస్తామని హెచ్చరిస్తున్నాను. మార్కాపురం జిల్లా నూతన కలెక్టరేట్ భవనానికి రూ. 50 కోట్లు మంజూరు చేస్తున్నాం. 20 నెలల పాలనలో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి.

యువతకు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటాం. అవినీతికి తావు లేకుండా మెగా డీఎస్సీ నిర్వహించాం. కానిస్టేబుళ్ల నియామకాలు పూర్తి చేశాం. వరద నీరు వృథాగా పోకుండా భూగర్భ జలాలు పెంచుతాం. గోదావరి నుంచి 6000 టీఎంసీలు, కృష్ణా నుంచి 1500 టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి వెళ్లింది. వెలిగొండ ప్రాజెక్టుకు కావాల్సింది కేవలం 53 టీఎంసీల నీరే. ఈ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య ఉంది. ఫ్లోరైడ్ సమస్య ఉన్న ప్రాంతాల్లో సురక్షిత నీరు సరఫరా చేస్తాం. పరిశుభ్రమైన రాష్ట్రం కోసం ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నాం. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పీ4 కార్యక్రమం చేపట్టాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి తెలిపారు.

**2019-24 మధ్య రాష్ట్రానికి చీకటి రోజులు**

"గత పాలకులు చేయని అపచారం లేదు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారు. కెమికల్స్ కలిపిన నెయ్యితో లడ్డూలు చేసి విక్రయించారు. ఆ నెపాన్ని హెరిటేజ్ పై మోపారు. ఆనాడు బాబాయ్ ని చంపేసి మరుసటి రోజు సాక్షి పత్రికలో నారా సుర రక్త చరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టాడు. నోరు తెరిస్తే బూతులు మాట్లాడతారు. నా తల్లి, భార్య, మా పార్టీ నేతలను ఇష్టానుసారంగా దుర్భాషలాడారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీకి రారు కానీ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కావాలంటారు. వాళ్లు బెదిరిస్తే ఇవ్వాలా. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓట్లు వేస్తేనే ఏదైనా సాధ్యం అని కూడా వారికి తెలీదా? గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంస జరిగింది. ప్రజలు ఇంట్లో నుంచి బయటకు రావాలంటే భయపడ్డారు. గంజాయి, భూ కబ్జాలు, దౌర్జన్యాలతో హడలిపోయారు.

నేను ఎవరు తిట్టినా లెక్కపెట్టుకోను. నేను జీవిస్తోంది ప్రజలు, రాష్ట్రం కోసమే. నాకు కుల, మత విభేదాలు లేవు. తెలుగు జాతి అభ్యున్నతి నాకు ముఖ్యం. బడుగు, బలహీన వర్గాలను పైకి తీసుకొచ్చి అవకాశాలు కల్పిస్తాం. నేను ఆనాడు టెక్నాలజీని ప్రమోట్ చేశాను. మన దూరదృష్టి కారణంగా దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణ నుంచి వస్తోంది. గుజరాత్ రాష్ట్రంలో 25 ఏళ్లుగా ఒకే పార్టీ అధికారంలో ఉంది. మోదీ 3వ సారి ప్రధాని అయ్యారు. మరోసారి అవుతారు. ప్రజలు ఏది మంచి, ఏది చెడు అనేది ఆలోచన చేసి...కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమర్థులను గెలిపించాలి" అని ముఖ్యమంత్రి కోరారు.

**స్థానిక రైతులతో కలిసి ఫీడర్ కాలువ పనులు పరిశీలన**

వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ పనుల శంకుస్థాపన అనంతరం రైతులు వెంకటేశ్వరరెడ్డి, సురవరం గండి వీరారెడ్డిలతో సంభాషిస్తూ ఫీడర్ కెనాల్ పనుల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. వెలిగొండ పూర్తి అయితే ఈ ప్రాంత భూగర్భజలాలు కూడా పెరుగుతాయని, బోర్లకు, చెరువులకు నీరు వస్తాయని ముఖ్యమంత్రికి రైతులు వివరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పనులు, ఫీడర్ కాలువ పనులు వేగంగా చేపడుతున్నందుకు ముఖ్యమంత్రికి స్థానిక రైతులు ధన్యవాదాలు తెలిపారు. అరటి, బొప్పాయి లాంటి పంటల సాగు చేసేందుకు అనుకూల ప్రాంతమని, మీరే శంకుస్థాపన చేశారు, మీరే ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేస్తున్నారని ముఖ్యమంత్రితో రైతులు అన్నారు. ప్రాజెక్టులో రూ.2500 కోట్ల విలువైన పనులు మిగిలి ఉన్నా వాటిని పూర్తి చేయకుండా జాతికి అంకింతం చేసినట్టు గత పాలకులు నాటకాలాడారని ముఖ్యమంత్రి విమర్శించారు.

**వెలిగొండ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష**

ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, పనులు జరుగుతున్న తీరుపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. 11,580 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా ఫీడర్ కాలువ పనులు చేపట్టామని జల వనరుల శాఖ అధికారులు వివరించారు. నల్లమల సాగర్ ప్రాంతంలో మూడు గ్యాప్స్ ఫిల్ చేసి రిజర్వాయర్ ఏర్పడిందని , తద్వారా 53.83 టీఎంసీల నీరు నిల్వ చేసుకునే అవకాశం ఉందని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. రోజుకు 200 మీటర్ల మేర కాలువ లైనింగ్ పనులు చేస్తున్నామని , 1.80 లక్షల క్యూబిక్ మీటర్ల మేర సైడ్ వాల్ పనులు మే చివరి నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రికి తెలిపారు. ఫ్లడ్ సీజన్ ప్రారంభం అయ్యే సమయానికి ఫీడర్ కాలువ సిద్ధం అయిపోతుందని వెల్లడించారు. 45 రోజుల్లో 45 టీఎంసీల మేర నీరు డ్రా చేసుకుని నల్లమల సాగర్ నింపేందుకు ప్రణాళిక చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు.

వెలిగొండ ప్రాజెక్టు సొరంగాలు, కాలువ పనులు తదితర అంశాలను నమూనా ద్వారా వివరించారు. కంబం చెరువును కూడా నింపేలా కాలువను అనుసంధానించినట్టు తెలిపారు. స్థానికంగా వివిధ చెరువులు, నీటి వనరుల్ని నింపేందుకు అవసరమైన స్ట్రక్చర్లను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశించారు. రూ. 400 కోట్లతో ఈ పనులు చేపట్టేందుకు వీలుగా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. వెలిగొండ టన్నెళ్ల పనులు పూర్తి అయ్యాక, పోరుమామిళ్ల, రాచర్లకు కూడా నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తి చేయాలని, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి ఎప్పటికప్పుడు తనకు తెలియచేయాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

**మార్కాపురంలో ముఖ్యమంత్రికి అపూర్వ స్వాగతం**

నూతన జిల్లాగా ఏర్పడిన తర్వాత తొలిసారి మార్కాపురంలో పర్యటించిన ముఖ్యమంత్రికి ఘన స్వాగతం లభించింది. మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, నిమ్మల రామానాయుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. జిల్లా ఏర్పాటు కలను నిజం చేసినందుకు ముఖ్యమంత్రికి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. మార్కాపురం జిల్లా కళ, వెలిగొండ జలకళ సభకు హాజరైన ముఖ్యమంత్రికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. వేదిక నుంచి ప్రజల మధ్యకు వేసిన ర్యాంపు పై నడుస్తూ, ప్రజలకు అభివాదం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ప్రజలు హర్షాతిరేకాల మధ్య ఆయన ప్రసంగం యావత్తూ ఉత్సాహంగా సాగింది. సభకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా ప్రజలు, అభిమానులు తరలి వచ్చారు.

# తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయి : కుమ్మెర జాతర ఘటనపై కేటీఆర్ ఆగ్రహం

తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయని, సమాజం తలదించుకోవాల్సిన ఘటన కుమ్మెర జాతరలో జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుమ్మెర జాతరలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుమ్మెర గ్రామస్థులు ఈరోజు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపిన కేటీఆర్ మాట్లాడుతూ, ఈనాటికీ కులం పేరు మీద దాడులు దారుణమని అన్నారు. రెండేళ్ల చిన్నారికి కులం తెలుసా, మతం తెలుసా, పసిగుడ్డు ఏం అడిగిందని పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ ఘటనకు కారణమైన 8 మందిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నారి ప్రాణాలు తీసిన వారికి ఎవరూ అండగా నిలవవద్దని అన్నారు.

నిందితులను కాపాడేయత్నం సిగ్గుమాలిన చర్య అన్నారు. వారు ఏ పార్టీకి చెందిన వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.1 కోటి పరిహారం చెల్లించాలని కేటీఆర్ అన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.

# 40 దేశాల నుంచి కోళ్లు, కోడిగుడ్లపై నిషేధం విధించిన సౌదీ అరేబియా.. జాబితాలో భారత్, చైనా

ప్రజారోగ్యం, ఆహార భద్రతను దృష్టిలో ఉంచుకుని గల్ఫ్ దేశం సౌదీ అరేబియా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 దేశాల నుండి కోళ్లు (పౌల్ట్రీ), గుడ్ల దిగుమతిపై సౌదీ ఫుడ్ అండ్ డ్రగ్ అథారిటీ (ఎస్ఎఫ్‌డీఏ) సంపూర్ణ నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంతర్జాతీయంగా వ్యాపిస్తున్న వివిధ రకాల అంటువ్యాధులు, ముఖ్యంగా ప్రమాదకరమైన బర్డ్ ఫ్లూ తదితర వైరస్ ల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఈ ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు స్పష్టం చేసింది.సౌదీ ప్రభుత్వం విడుదల చేసిన ఈ తాజా జాబితాలో భారత్‌తో పాటు చైనా, జర్మనీ, బ్రిటన్, జపాన్, ఇండోనేషియా, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాలు ఉన్నాయి. వీటితో పాటు మరో 16 దేశాల్లోని నిర్దిష్ట ప్రాంతాలపై పాక్షిక ఆంక్షలు విధించింది. వీటిలో అమెరికా, ఆస్ట్రేలియా, ఇటలీ, ఫ్రాన్స్ వంటి దేశాలు ఉన్నాయి. అంతర్జాతీయ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఈ దేశాల జాబితాను సవరిస్తామని అధికారులు వెల్లడించారు. అయితే, ఈ నిషేధం కేవలం పచ్చి మాంసం, గుడ్లకు మాత్రమే వర్తిస్తుందని సౌదీ అధికారులు క్లారిటీ ఇచ్చారు. ఆహార భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా తగిన ఉష్ణోగ్రత వద్ద ఉడికించిన (ఎఫ్‌-తీఎఫ్‌వన) పౌల్ట్రీ ఉత్పత్తులకు ఈ నిషేధం నుండి మినహాయింపు ఇచ్చారు. వైరస్ వ్యాప్తి చెందే అవకాశం లేని విధంగా ప్రాసెస్ చేసిన ఉత్పత్తులు, ధృవీకరించబడిన సంస్థల నుండి వస్తే అనుమతిస్తామని పేర్కొన్నారు.

# 'నా అన్వేషణ' యూట్యూబర్ అన్వేష్‌పై లుకౌట్ నోటీసులు

**భక్తుల మనోభావాలు దెబ్బతీశాడని పంజాగుట్ట పీఎస్‌లో కేసు నమోదు**

**ఫిర్యాదు చేసిన ప్రముఖ నటి కల్యాణి**

**తాజాగా లుకౌట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు**

'నా అన్వేషణ' యూట్యూబర్ అన్వేష్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా అతడు వీడియో విడుదల చేశాడంటూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి పంజాగుట్ట పోలీసులు ఈ నోటీసులు జారీ చేశారు.విశాఖపట్నంకు చెందిన అన్వేష్ విదేశాల్లో ఉంటూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా అతడు కొద్ది రోజుల క్రితం వీడియోను విడుదల చేశాడు. ఈ క్రమంలో ప్రముఖ సినీ నటి కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. తాజాగా లుకౌట్ నోటీసులు జారీ చేశారు. వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో ఇటీవల అన్వేష్ అకౌంట్‌ను ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ బ్లాక్ చేసింది. తన ఖాతాను ఇన్‌స్టాగ్రామ్ బ్లాక్ చేయడాన్ని అన్వేష్ తేలిగ్గా తీసుకున్నాడు. తనకు యూట్యూబ్ ద్వారా పెద్ద మొత్తంలో డబ్బులు వస్తున్నాయని ఈ ఖాతా పోతే తనకు వచ్చే నష్టమేమీ లేదని తెలిపాడు. ఆయన మరో ఇన్‌స్టాగ్రామ్ ఖాతాతో పాటు యూట్యూబ్‌ను కూడా బ్లాక్ చేయాలని పోలీసులు లేఖ రాయనున్నారు.

# న్యాయ వ్యవస్థలో అవినీతిపై ఎన్‌సీఈఆర్‌టీ బుక్‌లో ఛాప్టర్

ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి కొత్త సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్‌లో 'న్యాయ వ్యవస్థలో అవినీతి' అనే అధ్యాయాన్ని చేర్చడంపై సుప్రీం కోర్టు స్పందించింది. బుధవారం ఈ అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించింది. ఇలాంటి అంశంపై సోషల్ సైన్స్ పుస్తకంలో అధ్యాయాన్ని చేర్చడం తీవ్ర ఆందోళనకర అంశమని దేశ సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. సీనియర్ అడ్వకేట్లు కపిల్ సిబాల్, అభిషేక్ ఎం సింఘ్వి ఈ అంశాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. 8వ తరగతి పిల్లలకు న్యాయ వ్యవస్థలో అవినీతిపై పాఠాన్ని చెప్పబోతున్నారని, ఇది చింత కలిగించే అంశమని వారు తెలిపారు. బ్యూరోక్రసీ, రాజకీయాల్లో ఉన్న అవినీతి గురించి ఒక్క అంశాన్నీ ప్రస్తావించకుండా, కేవలం న్యాయవ్యవస్థలోనే అవినీతి జరుగుతోందని అన్నట్టుగా విద్యార్థులకు చూపించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. దీన్ని సుమోటోగా స్వీకరించాలని సుప్రీంకోర్టు బెంచ్‌కు సిబల్, సింఘ్వి విన్నవించారు.

**ఉద్దేశపూర్వక, ప్రణాళికాబద్ధ చర్యలాగే కనిపిస్తోంది**

దీనిపై ఘాటుగా స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయవ్యవస్థకు అపకీర్తిని తెచ్చే అవకాశాన్ని తాను ఎవ్వరికీ ఇవ్వనని తేల్చి చెప్పారు. చట్టం తన పనిని తాను చేసుకుపోతుందని ఆయన స్పష్టం చేశారు. దేశ న్యాయ వ్యవస్థకు అధిపతిగా తన పనిని తాను చేశానని, న్యాయ వ్యవస్థలో అవినీతి అనే ఛాప్టర్‌ను సుమోటోగా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకున్నానని వెల్లడించారు. ఇలాంటి అంశంపై సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్‌లో ఛాప్టర్‌ను చేర్చడం అనేది ఉద్దేశపూర్వక, ప్రణాళికాబద్ధ చర్యలాగే కనిపిస్తోందని, దీనిపై ఇంకా ఎక్కువ మాట్లాడలేనని సీజేఐ అన్నారు. ఈ అంశాన్ని సుప్రీం కోర్టు దృష్టికి తీసుకొచ్చినందుకు కపిల్ సిబల్, అభిషేక్ ఎం సింఘ్విలను ఆయన అభినందించారు.

**ఎంత పెద్ద స్థానంలో ఉన్నవారైనా సరే, ఆ ఛాన్స్ ఇవ్వను**

"భారత న్యాయ వ్యవస్థ అధిపతిగా ఈ అంశంపై నాకు పూర్తి అవగాహన ఉంది. మేం ఒకరోజు పాటు ఎదురు చూస్తాం. న్యాయ వ్యవస్థలో అవినీతి అనే టాపిక్‌పై పాఠాన్ని చేర్చడం కచ్చితంగా యావత్ న్యాయ వ్యవస్థకు ఆందోళన కలిగించే అంశం. న్యాయవాదులతో పాటు న్యాయమూర్తులకూ ఇది చింతించే విషయం. దీనిపై నాకు చాలా కాల్స్, మెసేజ్‌లు వస్తున్నాయి. అందుకే ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరిస్తున్నాను. ఎంత పెద్ద స్థానంలో ఉన్న వారైనా సరే, న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే అవకాశాన్ని నేను ఎవ్వరికీ ఇవ్వను. చట్టం తన పనిని తాను చేసుకుపోతుంది" అనే కీలక కామెంట్స్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేశారు. భారత రాజ్యాంగపు మౌలిక స్వరూపానికి వ్యతిరేకంగా ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్ కనిపిస్తోందని న్యాయమూర్తి జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి వ్యాఖ్యానించారు.

**ఫిబ్రవరి 23నే విడుదలైన సోషల్ సైన్స్ పుస్తకం**

వాస్తవానికి ఎన్‌సీఈఆర్‌టీ 8వతరగతి కొత్త సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్ పార్ట్ - 2ను ఈ ఏడాది ఫిబ్రవరి 23నే విడుదల చేశారు. 'ఎక్స్‌ప్లోరింగ్ సొసైటీ : ఇండియా అండ్ బియండ్' అనే టైటిల్‌తో ఈ బుక్ వచ్చింది. ఇందులోనే ది రోల్ ఆఫ్ ది జ్యుడీషియరీ ఇన్ అవర్ సొసైటీ అనే వివాదాస్పద ఛాప్టర్ ఉంది. ఈ ఛాప్టర్‌లో జస్టిస్ డిలేయిడ్ ఈజ్ జస్టిస్ డినైడ్, కరప్షన్ ఇన్ ది జ్యుడీషియరీ అనే రెండు సెక్షన్లు ఉన్నాయి. న్యాయవ్యవస్థలో అవినీతి, దేశంలో భారీగా పేరుకుపోయిన కోర్టు కేసులు, జడ్జీల కొరత, న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు వంటి అంశాలను ఈ ఛాప్టర్‌లో ప్రస్తావించారు. జడ్జీలకు ఒక ప్రవర్తనా నియమావళి ఉంటుందని, దాని ప్రకారం వాళ్లు కోర్టులో, బయట వ్యవహరించాల్సి ఉంటుందని ఈ ఛాప్టర్‌లో పేర్కొన్నారు. 1947లో జరిగిన భారత్ -పాక్ విభజన, జలియన్ వాలా బాగ్ ఉదంతం వంటి అంశాలపైనా ఈ పుస్తకంలో కొత్త కోణంలో విశ్లేషణను అందించారనే చర్చ జరుగుతోంది. దీని విక్రయాలు ఫిబ్రవరి 24న మొదలయ్యాయి. ఇక ఎన్‌సీఈఆర్‌టీ 8వతరగతి సోషల్ సైన్స్ బుక్ పార్ట్ 1ను 2025 జులైలో విడుదల చేశారు. ఈ పాత సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్‌లో న్యాయ వ్యవస్థ నిర్మాణ స్వరూపం,కోర్టుల పాత్ర అనే అంశాలను మాత్రమే ప్రస్తావించారు.

# బి వి ఆర్ ఐ టి లో ప్రారంభమైన భాజా సే బగ్గి పోటీలు..








**ఈ పోటీలను ప్రారంభించిన జేఎన్ టి యూ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ ప్రొఫెసర్ టి కిషన్ కుమార్ రెడ్డి**

**సమస్త ప్రక్షాళనం/నర్సాపూర్:**నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి.వి.ఆర్.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయస్థాయి మెకానికల్ బాజా సే ఇండియా 2026 భగ్గి పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు దేశవ్యాప్తంగా 51 ఇంజనీరింగ్ కళాశాల నుంచి 1500 కు పైగా విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అయితే ఈ బగ్గి పోటీల ప్రారంభోత్సవ నికి ముఖ్యఅతిథిగా హాజరైన జేఎన్ టి యూ హైదరాబాద్ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ ప్రొఫెసర్ టి కిషన్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ బగ్గి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అంతర్గత దహన యాత్రల నుంచి ఎలక్ట్రిక్ వాహనాలకు మారుతున్న నేటి యుగంలో అభివృద్ధి చెందుతున్న ఈవీ టెక్నాలజీల చుట్టూ ఉన్న అనిశ్చితుల గురించి వివరించారు. ముఖ్యంగా ఏ ఎల్ గా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీల ప్రభావంతో వేగవంతంగా మారుతున్న ప్రకృతి దృశ్యంలో విద్యార్థులు ఆచరణాత్మక అనుభవాన్ని పొందడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. బాజా వంటి కార్యక్రమాలు విద్యార్థుల బహిర్గత విశ్వాసాన్ని పెంపొందించడం కంపెనీలు చురుకుగా కోరుకునే నైపుణ్యాల అభివృద్ధికి ఘనీయంగా దోహదపడతాయని ఆయన అన్నారు. అనంతరం బాలరాజు సుబ్రహ్మణ్యం చైర్మన్ ఆర్గనైజింగ్ కమిటీ బాజా.సై ఇండియా మాట్లాడుతూ ఈ పోటీ లు అనుభవాత్మక విద్యకు జాతీయ వేదికగా ఎలా ఎదిగిందో క్లుప్తంగా వివరించారు .పరిశ్రమ, విద్యాసంస్థల మధ్య బలమైన అనుబంధాన్ని ఏర్పరుస్తూ భవిష్యత్తు మొబిలిటీ సవాలను ఎదుర్కనే సామర్థ్యాన్ని విద్యార్థులు పెంపొందిస్తుందని తెలిపారు. విష్ణు ఎడ్యుకేషనల్ సోసైటీ కార్యదర్శి శ్రీ ఆదిత్య విస్సాం మాట్లాడుతూ బి వి ఆర్ ఐ టి లో సాంకేతిక అభివృద్ధి వినూత్న కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యంత ఇస్తూ వరుసగా మూడు సంవత్సరాల పాటు బాజా సే ఇండియా పోటీలు తమ కళాశాలలో నిర్వహించడం తమకు ఎంతో గౌరవంగా ఉందని తెలియజేశారు. టైటిల్ స్పాన్సర్ ప్రతినిధిగా హాజరైన శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పరిశ్రమల భాగస్వామ్యం విద్యార్థుల అభివృద్ధికి ఎంతో ముఖ్యమని వివరించారు. అదేవిధంగా అరుణ్ జోరా చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ కో కన్వీనర్ బజా సే ఇండియా లలిత పాత్ర మాట్లాడుతూ పోటీలలో వైవిధ్యం సామాగ్రతకు ప్రాధాన్యత నిచ్చే చర్చలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ బాజా సే

ఇండియా జైంట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళీకృష్ణ, కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ ,ప్రిన్సిపాల్ సంజయ్ దుబే, మేనేజర్ బాపిరాజు, శ్రీ మనోనిత్ సింగ్ అన్ని విభాగాల డీన్ లు ఫ్యాకల్టీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి 26 నుండి 28 వరకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవాలు.



**సమస్త ప్రక్షాళనం మోమిన్ పేట్: ఫిబ్రవరి 25,** మోమిన్ పేట మండల పరిధిలోని వెల్చల్ గ్రామానికి చెందిన గొల్ల పర్మయ్య స్వామి గుట్టను తొలసి గుడిగా మలచిన ఏకైక వ్యక్తి. ఒక మామూలు మనిషి తన స్వహస్తాలతో గొడ్డలిని పనిముట్టుగా వాడి గుట్టను గుహగా మలిచిన ఏకైక వ్యక్తి గొల్లపర్మయ్యస్వామి. ప్రస్తుతం ఈ క్షేత్రం అద్భుత గుహాలయం గా మారి ఆధ్యాత్మికతకు ప్రత్యేకంగా నిలయంగా మారిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్రం రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందినది. ఎత్తయిన కొండలలో వెలసిన గుహ పచ్చని ప్రకృతిలో హల్లాదకరమైన వాతావరణం మరియు ,స్వచ్ఛమైన నీటితో నిండి ఉండే గుండం ఇచ్చుట ప్రత్యేకత. అజంత గృహాలను పోలిన అద్భుత గుహాలయం తెలంగాణ అజంతగా గుర్తింపు చెందినది. ఈ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం 1960 వ సంవత్సరంలో గ్రామస్తులకు తెలియడంతో, గ్రామస్తుల సహకారంతో దాతల సహాయంతో ఈ పుణ్యక్షేత్రం దినదినాభివృద్ధి చెందుతున్నది. స్వామివారికి నిత్య పూజలతో పాటు ప్రతి సంవత్సరం నిర్వహించే జాతర మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు అవుతున్నారు. ఈనెల 26న పాల్గొన శుద్ధ దశమి గురువారం నుండి శుద్ధ ద్వాదశి 28 శనివారం వరకు నిర్వహించడం జరుగుతుంది. 26న స్వామివారి ధ్వజా రోహణం, సాయంత్రం బోనాలు రాత్రి పల్లకి సేవ మరియు భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. 27న శుక్రవారం స్వామి వారి రథోత్సవం ఊరేగింపు, అనంతరం భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. 28న పాల్గొన శుద్ధ ద్వాదశి శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం పెరుగు వసంతం, భక్త బృందం చే భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి దైవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ & స్టేషనరీ పంపిణీ




(సత్యమేవ జయతే )టీం విజన్ వారి ఆర్థిక సహాయంతో మునిపల్లి మండలం, పీర్లాా పెద్ద చెల్మడ పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ రోజు రాయికోడ్ మండలం లో వివిధ పాఠశాలలో 300 పంపిణీ చేయడం జరిగిందినేటి కార్యక్రమం ప్రధాన ధాత : స్వప్న ప్రియఅలాగే
టీం విజన్ సభ్యులు ప్రసాద్ , శ్రీకాంత్, , గిరిష్ , శేఖం ఈ కార్యక్రమం ముఖ్య సభ్యులు గా ఉండి అనేక కార్యక్రమాలు చేస్తున్నారు.గతంలో హస్నాబాద్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి, ప్రస్తుతం బదిలీపై వెళ్లిన శ్రీ కె. నరసింహులు గారు విద్యార్థుల పట్ల ఉన్న అభిమానం తో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.గత 15 సంవత్సరాలుగా టీం విజన్ వారు అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రతి సంవత్సరం అనేక పాఠశాలలో స్టేషనరీ పంపిణీ చేసి పేద విద్యార్థులకు చేయూతనిస్తున్నారు.ప్రధానో పాధ్యాయులు అజయ్ , ఉపాధ్యాయులు కిష్టయ్య, రమేష్ నాయక్ పాల్గొన్నారు

# ఇంటర్ పరీక్షలు ప్రశాంతం.

**తాండూరులో తొలిరోజు 57 మంది గైర్హాజరు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు.**




**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 25/తాండూర్.**తాండూరు పట్టణంలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఇంటర్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని తాండూరులో మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి రోజు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు పరీక్షలు జరిగాయి. ఉదయం 8-30గంటలకే విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు.ఈసారి 1 నిమిషం నిబంధన ఎత్తివేసి 5నిమిషాల ఆలస్యంకు అనుమతి ఇవ్వడంతో ఎలాంటి ఇబ్బందులు ఎదురవలేదు. విద్యార్థులు నిర్ణీత సమయానికంటే ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఉన్న రెండు పరీక్షా కేంద్రాల వద్ద ఓ ముగ్గురు విద్యార్థులు తడబాటుకు గురయ్యారు. ఒక పరీక్షా కేంద్రానికి బదులు మరో కేంద్రానికి వచ్చి ఇబ్బంది పడ్డారు. కేంద్రం వద్ద ఉన్న బలరాం అనే కానిస్టేబుల్‌తో పాటు స్థానికులు విద్యార్థినిలను సరైన పరీక్షా కేంద్రంకు తరలించారు.

**ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి. మౌళిక సదుపాయాల కల్పనకు కృషి**

**- మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్‌రెడ్డి**

**పట్టణంలోని 35వ వార్డులో పర్యటించిన చైర్ పర్సన్**



**తాండూరు, సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 25/తాండూర్** తాండూరు పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి దృష్టిసారించడం జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్‌రెడ్డి అన్నారు.బుధవారం తాండూరు పట్టణం 35వ వార్డులో ఆమె పర్యటించారు. వార్డులలో కాలనీలో తిరగుతూ సమస్యలను పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ దీపాలు, మురుగు కాలువలు తదితర నిర్వహణ పనులను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

## లండన్ లో తెలుగు యవకుడి మృతి

ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లి, ప్రయోజకుడవుతాడనుకున్న ఆ ఇంటి ఆశల దీపం ఆరిపోయింది. లండన్‌లో జరిగిన ఒక ఘోర అగ్నిప్రమాదంలో కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని కొండయ్యపేటకు చెందిన గొంతి అభిషేక్ (28) మృతి చెందాడు. ఈ వార్తతో ఆ గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.అభిషేక్ తండ్రి ఆస్కారరావు ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీహెచ్‌ఓ (జనూ)గా విధులు నిర్వహిస్తున్నారు. తన కుమారుడిని ఉన్నత విద్యావంతుడిగా చూడాలన్న ఆకాంక్షతో మూడేళ్ల క్రితం ఆయన అభిషేక్‌ను ఎంబీఏ చదివేందుకు లండన్ పంపారు. చదువు పూర్తయిన తర్వాత అభిషేక్ అక్కడే ఒక సంస్థలో ఉద్యోగం సంపాదించి స్థిరపడ్డాడు. కేవలం ఆరు నెలల క్రితమే ఆయన స్వస్థలానికి వచ్చి కుటుంబ సభ్యులతో సరదాగా గడిపి వెళ్లాడు. అంతలోనే ఈ ఘోరం జరగడం ఆ కుటుంబాన్ని కోలుకోలేని దెబ్బ తీసింది.అగ్నిప్రమాదం వివరాల్లోకి వెళితే... అభిషేక్ నివసిస్తున్న రెండంతస్తుల భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.

# చిట్టిగిద్ద గ్రామంలో రత్నమొల్ల రవీందర్ రెడ్డి సేవా కార్యక్రమం

సమస్త ప్రక్షాళనం - వికారాబాద్ జిల్లా / నవాబుపేట్, ఫిబ్రవరి 25: వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం పులిమామిడి గ్రామానికి చెందిన, ప్రజా సేవకు అంకితమైన నాయకుడు రత్నమొల్ల రవీందర్ రెడ్డి (ఆర్.ఆర్.ఆర్) బుధవారం నాడు చిట్టిగిద్ద గ్రామంలో హెల్త్ కిట్లను బహుకరణ చేసి మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఎలాంటి రాజకీయ బంధాలకు అతీతంగా, నిస్వార్థ సేవతో నిరంతరం ప్రజల మధ్య నిలుస్తూ, అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతున్న రవీందర్ రెడ్డి, నిజంగానే ప్రజా నాయకుడిగా ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. ఆయన చేపట్టిన ఈ హెల్త్ కిట్ల పంపిణీ కార్యక్రమం గ్రామ ప్రజలందరిలో ఆనందాన్ని నింపింది. 'ఆర్.ఆర్.ఆర్' అంటే కేవలం ఒక పేరు కాదు, అది ప్రజల ఆశలకు, నమ్మకానికి ప్రతీక అని చిట్టిగిద్ద గ్రామస్తులు కొనియాడారు. రవీందర్ రెడ్డిని చూసి నేటితరం నాయకులు స్ఫూర్తి పొందాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ మహత్తర కార్యక్రమంలో మండల హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్, చిట్టిగిద్ద గ్రామ సర్పంచ్ శ్రీధర్ రావు, వందేమాతరం విష్ణువర్ధన్, పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి వంటి ప్రముఖులు పాల్గొని రవీందర్ రెడ్డి సేవలను ప్రశంసించారు. ప్రజల సంక్షేమమే తన ధ్యేయం అని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి ప్రకటించారు. ఆయన నిస్వార్థ సేవకు ప్రజలు అభినందనలు తెలియజేశారు.



# రైతులకు కేంద్రం భారీ శుభవార్త.. వచ్చే నెల నుంచే.. ప్రతీఒక్క రైతుకు బెనిఫిట్



రైతలుకు కేంద్ర ప్రభుత్వం ఊరట కలిగించనుంది. త్వరలో పార్లమెంట్‌లో కొత్త విత్తన చట్టాన్ని ఆమోదించనుంది. ఇప్పటికే బిల్లు రెడీ అవ్వగా.. త్వరలో కేబినెట్ ఆమోదముద్ర వేయనుంది. అనంతరం పార్లమెంట్‌లో ఆమెదించి అమల్లోకి తీసుకురానుంది. ఈ బిల్లు వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు కలగనున్నాయి. రైతులకు ప్రయోజనం చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త చట్టాన్ని త్వరలో తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లోనే ఈ బిల్లు తీసుకురానుంది. ఈ బిల్లుతో నకిలీ విత్తనాల సరఫరా, పంపిణీకి అడ్డుకట్ట పడనుండగా.. అలాంటి నేరాలకు పాల్పడినవారికి కఠిన శిక్షలు, భారీగా జరిమానా విధించనున్నారు. ఇప్పటివరకు ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారికి చట్టాలు కఠినంగా లేవు. దీంతో వారికి శిక్షలు పడటం లేదు. కేంద్రం కొత్తగా తీసుకురానున్న చట్టంతో వారికి భారీగా జరిమానా పడటంతో పాటు రైతులు నకిలీ విత్తనాలు కొని నష్టపోవడం తగ్గుతుంది. ఈ కొత్త బిల్లు ఏంటి..? ఏయే అంశాలు ఉంటాయి..? రైతులకు ఎలాంటి లాభం జరగనుంది? అనే విషయాలు చూద్దాం.

మార్చి 9వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు రెండో విడత బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో కొత్త విత్తన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్దమవుతోంది. ఈ బిల్లును కేంద్ర మంత్రివర్గ ఆమోదం కోసం ఏ క్షణమైనా వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ పంపనుంది. బిల్లుకు సంబంధించి చట్టపరమైన పరిశీలన ప్రక్రియ, సంప్రదింపులు ఇప్పటికే పూర్తవ్వగా.. త్వరలోనే బిల్లును కేబినెట్ ఆమోదించనుంది. కేబినెట్ ఆమోదం తర్వాత బిల్లును మార్చి 9 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నారు. కొత్త బిల్లును ప్రవేశపెట్టడానికి 2004 నుంచి రాజ్యసభలో ఉన్న పాత విత్తన బిల్లును కేంద్రం ఇప్పటికే వెనక్కి తీసుకుంది. గత ఏడాది నవంబర్‌లో వ్యవసాయ మంత్రిత్వశాఖ విత్తనాల బిల్లు-2025 ముసాయిదాను విడుదల చేసి అభిప్రాయాలు సేకరించింది.

రూ.30 లక్షలు జరిమానాఆరు దశాబ్దాల క్రితం విత్తనాల చట్టం,1966 అమల్లోకి వచ్చింది. ఈ చట్టం స్థానంలో కొత్త విత్తన చట్టాన్ని కేంద్రం అమలు చేయనుంది. ఈ చట్టం అమల్లోకి వస్తే నకిలీ విత్తనాలు అమ్మేవారికి రూ.30 లక్షల జరిమానాతో పాటు మూడేళ్ల జైలుశిక్ష విధించే అవకాశముంటుంది. అలాగే కొత్త విత్తన రకాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. నమోదుకాని విత్తనాలు అమ్మినా జరిమానా, జైలుశిక్ష విధిస్తారు. ప్రస్తుతం ఉన్న చట్టం నోటిఫైడ్ రకాలు, విత్తనాలను మాత్రమే నియంత్రిస్తుంది. పరిశోధన హైబ్రిడ్ రకాలు, నోటిఫై చేయని రకాలను నియంత్రించడానికి నిబంధన లేదు. ఇక పచ్చి ఎరువు విత్తనాలు, వాణిజ్య తోటలు, తోటల పంటలు ప్రస్తుత చట్టం పరిధిలో లేవు. ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం నేరాలు, జరిమానాలు తక్కువగా ఉన్నాయి. దీంతో నకిలీ విత్తనాలను అరికట్టి రైతులకు లబ్ది చేకూర్చేందుకు కొత్త విత్తన చట్టాన్ని కేంద్ర అమల్లోకి తీసుకురానుంది.

# ధోతీలో వరుడు, బనారసి చీరలో వధువు.. హిందూ ఆచారాలతో కాశీలో ఒక్కటైన మెక్సికన్ జంట




ధోతీలో వరుడు, బనారసి చీరలో వధువు.. హిందూ ఆచారాలతో కాశీలో ఒక్కటైన మెక్సికన్ జంట హవనము, సప్తపది, వధూవరుల ప్రమాణాలు వంటి మొత్తం వేద ఆచారాలు అనుసరించారు. మంత్రాల పఠనం, ధూపపు కర్రల సువాసన, గంగా నది ప్రశాంతమైన ప్రవాహం వాతావరణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపాయి. విదేశీ వధూవరులు సాంప్రదాయ భారతీయ దుస్తులను ధరించారు. వరుడు ధోతీ-కుర్తా, వధువు ఎరుపు బనారసి చీర ధరించి, వివాహ వేడుకకు సాంస్కృతిక వైభవాన్ని పెంచారు. ఆధ్యాత్మిక నగరం వారణాసి మరోసారి సనాతన ధర్మం, శాశ్వత సంప్రదాయాలు, ప్రపంచ ఆకర్షణకు వార్తల్లో నిలిచింది. ప్రపంచ ప్రఖ్యాత అస్సీ ఘాట్ వద్ద, మెక్సికోకు చెందిన ఒక విదేశీ జంట భారతీయ సాంప్రదాయంతో ఒక్కటయ్యారు. గంగా నది మధ్యలో ఒక పడవలో వేద ఆచారాల ప్రకారం వివాహం చేసుకోవడం ద్వారా ఒక ప్రత్యేకమైన ఉదాహరణగా నిలిచారు. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని వీక్షించడానికి స్థానికులు, భక్తులు, పర్యాటకులు ఘాట్ వద్దకు తరలివచ్చారు.మెక్సికోలోని చిల్ సిటీ నివాసితులు అయిన రుయిజ్ కాబ్రోల్, గొంజలో మిగ్యుల్ చాలా కాలంగా భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాల పట్ల ఆకర్షితులయ్యారు. వారు భారతదేశ ఆధ్యాత్మిక రాజధాని వారణాసిలో తమ వివాహ జీవితాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. నిర్ణీత శుభ సమయంలో, గంగానది మధ్యలో అలంకరించిన పడవపై ఒక మండపాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అక్కడ వేద మంత్రోచ్చారణలు, సాంప్రదాయ ఆచారాలతో వివాహం చేసుకున్నారు.

వివాహ వేడుకను ఆచార్య దీపక్ పాండే నిర్వహించారు. హవనము, సప్తపది, వధూవరుల ప్రమాణాలు వంటి మొత్తం వేద ఆచారాలు అనుసరించారు. మంత్రాల పఠనం, ధూపపు కర్రల సువాసన, గంగా నది ప్రశాంతమైన ప్రవాహం వాతావరణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపాయి. వధూవరులు సాంప్రదాయ భారతీయ దుస్తులను ధరించారు. వరుడు ధోతీ-కుర్తా, వధువు ఎరుపు బనారసి చీర ధరించి, వివాహ వేడుకకు సాంస్కృతిక వైభవాన్ని పెంచారు.

వివాహ సమయంలో, ఘాట్ వద్ద ఉన్న ప్రజలు, నూతన వధూవరులపై పూల వర్షం కురిపించి, ఆశీర్వదించారు. చాలా మంది పర్యాటకులు ఈ అద్భుతమైన క్షణాన్ని తమ కెమెరాలలో బంధించారు. హాజరైన వారు దీనిని "సంస్కృతుల సంగమం"గా అభివర్ణించారు, ఈ కార్యక్రమం భారతీయ సంప్రదాయాల ప్రపంచవ్యాప్తంగా ఆమోదానికి ప్రతీక అని అన్నారు.వారణాసిలో భారతీయ ఆచారాల ప్రకారం విదేశీ పర్యాటకులు వివాహం చేసుకునే ధోరణి క్రమంగా పెరుగుతోంది. ఇది స్థానిక పూజారులు, పర్యాటక వ్యాపారంలో పాల్గొన్న వారికి ఉపాధిని కల్పించడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా కాశీ సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేస్తుంది. గంగా నది ఒడ్డున జరిగిన ఈ వేద వివాహం, వారణాసి కేవలం ఒక నగరం మాత్రమే కాదని, ప్రపంచం నలుమూలల నుండి ప్రజలను ఆకర్షిస్తూ.. విశ్వాసం, సంస్కృతి, ఆధ్యాత్మికతకు శక్తివంతమైన కేంద్రమని మరోసారి రుజువు చేస్తుంది.

# వికారాబాద్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జగ జ్యోతి బసవేశ్వర విద్యా సంస్థకు మున్సిపల్ నోటీసులు.



MUNICIPAL COUNCIL VIKARABAD :: VIKARABAD DISTRICT
Email: vikarabadmunicipality@gmail.com

Show Cause Notice under Section 174,178, 181 & 286 of Telangana Municipalities Act 2019

MCV/G1/16/2026, Date:24.02.2026

Sub:- Vikarabad Municipality - Town Planning Section - Unauthorized construction Construction of Tin Shed and Compound wall in Sy.No:267/AA, 267/E- Show Cause Notice Section 174,178, 181 & 286 of Telangana Municipalities Act, 2019- Regarding.

Ref:- Representation of Smt.B.Bichamma, W/o B.Eshwarappa, vide No.MCV/G1/3839/2026, Dated: 20.02.2026

*****

It has come to the notice of this office, vide representation made by Smt.B.Bichamma, W/o B.Eshwarappa, reference 1st cited above, that you have carried out unauthorized construction of in the name of M/s.Jagath Jyothi Educational Institute in Sy.No:267/AA and 267/E of Yennepally village, Vikarabad Mandal, Vikarabad District, without obtaining prior permission as required under section 174 of the Telangana Municipalities Act, 2019. Thus violated the provisions of the section 174, 178, 181 &286 of the Telangana Municipalities Act, 2019, Telangana State Building Permission Approval and Self Certification System (TS-bPASS Act, 2020), Building rules issued videG.O.Ms.No.168 MA & UD (M) Dt:07.04.2012 and G.O.Ms.No.62, MA & UD (Plg.III) Dt:21.03.2020 and other amendments from time to time issued by the Government.

**Stage of Construction:**

**Constructed Tin shed for function hall roof and compound wall.**

Therefore, you are hereby directed to immediately stop all ongoing construction activities and submit a written explanation within (7) days from the date of receipt of this notice to show sufficient cause as to why action should not be taken against you for the said violation. Failure to comply will result in further action to remove, alter, or demolish the unauthorized construction, encroachments, or deviated portions without any further notice. The expenses incurred for such actions will be recovered from you as per the provisions of theTelangana Municipalities Act, 2019.

Municipal Commissioner
Vikarabad Municipality.

To
M/s.Jagath Jyothi Education Institute,
Yennepally, Vikarabad,
Vikarabad District

**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 25/**వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్నెపల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు సీరియస్ అయ్యారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినందుకు గాను 'జగత్ జ్యోతి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్' కు మున్సిపల్ కమిషనర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఎన్నెపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 267/ఆఆ మరియు 267/ఇ లలో ఎటువంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండానే ఫంక్షన్ హాల్ కోసం టిన్ షెడ్, కాంపౌండ్ వాల్ నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. దీనిపై బిచ్చమ్మ అనే వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు.తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019లోని సెక్షన్లు 174, 178, 181 మరియు 286 కింద ఈ నోటీసు జారీ చేశారు,ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని కమిషనర్ ఆదేశించారు.అనుమతులు లేకుండా ఎందుకు నిర్మాణాలు చేపట్టారో వారం రోజుల్లో వ్రాతపూర్వక వివరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్ణీత సమయంలోగా వివరణ ఇవ్వని పక్షంలో, సదరు అక్రమ నిర్మాణాలను మున్సిపల్ సిబ్బందితో తొలగిస్తామని, దానికి అయ్యే ఖర్చును కూడా సదరు సంస్థ నుంచే వసూలు చేస్తామని నోటీసులో హెచ్చరించారు.ఆ-ఫాయిూ నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు తెలియజేశారు.

# చేవెళ్ల నియోజకవర్గంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న భీమ్ భరత్





సమస్త ప్రక్షాళనం - వికారాబాద్ జిల్లా / నవాబుపేట్, ఫిబ్రవరి 25 :చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ గారు బుధవారం నాడు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను పలకరించారు. రెండు ముఖ్యమైన శుభకార్యాల్లో ఆయన హాజరై సందడి చేశారు. ముందుగా, నవాబ్ పేట మండలం పుల్ మామిడి గ్రామానికి చెందిన సోమనోల్ల బాలరెడ్డి గారి కూతురు వివాహ వేడుకలకు భీమ్ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం, చేవెళ్లలోని దామరగిద్ద దొడ్డి సత్తయ్య గారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో భీమ్ భరత్ పాల్గొన్నారు, సత్తయ్య కుటుంబ సభ్యులకు గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపి, వారికి ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమాలలో భీమ్ భరత్ తో పాటుగా కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట మండలం అధ్యక్షులు వెంకటయ్య గారు, బి బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి గారు, చేవెళ్ల మధుసూదన్ గుప్తా గారు, చేవెళ్ల మున్సిపాలిటీ కౌన్సిలర్ తల్లపల్లి నర్సింలు, మాల వెంకటయ్య సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, భీమ్ భరత్ పర్యటన నియోజకవర్గంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

## చేవెళ్ల నియోజకవర్గంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న భీమ్ భరత్ గారు



సమస్త ప్రక్షాళనం - వికారాబాద్ జిల్లా / నవాబుపేట్, ఫిబ్రవరి 25 చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ గారు బుధవారం నాడు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను పలకరించారు. రెండు ముఖ్యమైన శుభకార్యాల్లో ఆయన హాజరై సందడి చేశారు. ముందుగా, నవాబ్ పేట మండలం పుల్ మామిడి గ్రామానికి చెందిన సోమనోల్ల బాలరెడ్డి గారి కూతురు వివాహ వేడుకలకు భీమ్ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం, చేవెళ్లలోని దామరగిద్ద దొడ్డి సత్తయ్య గారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో భీమ్ భరత్ పాల్గొన్నారు, సత్తయ్య కుటుంబ సభ్యులకు గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపి, వారికి ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమాలలో భీమ్ భరత్ తో పాటుగా కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట మండలం అధ్యక్షులు వెంకటయ్య గారు, బి బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి గారు, చేవెళ్ల మధుసూదన్ గుప్తా గారు, చేవెళ్ల మున్సిపాలిటీ కౌన్సిలర్ తల్లపల్లి నర్సింలు, మాల వెంకటయ్య సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, భీమ్ భరత్ పర్యటన నియోజకవర్గంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

# కొల్లూరు ఎగ్జిట్ 2 పనులు త్వరలో పూర్తి

**కొల్లూరు ఎగ్జిట్ 2 పనులు త్వరలో పూర్తి**

**- మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

**- సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ**



ప్రతినిధి కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఓఆర్ఆర్ ఎగ్జిట్ సర్వీస్ రోడ్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు అసంపూర్తిగా వదలివేయటం పదేళ్లు అధికారంలో ఉన్న అసమర్థతే కారణమని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు విమర్శించారు. బుధవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం కొల్లూరు ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెంబర్ 2 వద్ద జరుగుతున్న సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీ రఘునందన్ రావు పర్యవేక్షించారు. ఎగ్జిట్ 2 వద్ద పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. మహానగరానికి మణిహారంగా నిర్మించిన అవుటర్ రింగ్ రోడ్డులో ఎగ్జిట్ 2 ఓ సమస్యగా మారిందని అన్నారు. అప్రోచ్ రోడ్డుకు కనెక్టివిటీ లేకపోవటం, రైల్వే లైన్ సమస్యతో ఇక్కడ సర్వీస్ రోడ్డు అసంపూర్తిగా వదలివేయటం జరిగిందన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం ప్రజా సమస్యను పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. తాను ఎంపీగా గెలిచిన తరువాత అన్ని శాఖల సమన్వయంతో 25 కోట్లు నిధులను మంజూరు చేయించటం జరిగిందని గుర్తుచేశారు. అదేవిధంగా రెండున్నర ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ నెలాఖరు కల్లా పనులు పూర్తి చేసి ఎగ్జిట్ 2 సర్వీస్ రోడ్డును ప్రజా బాహుళ్యం లోనికి తీసుకువస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సర్వీస్ రోడ్ పూర్తయిన తర్వాత గేటెడ్ కమ్యూనిటీ తెల్లాపూర్, కొల్లూరు, ఉస్మాన్ నగర్, నాగులపల్లి, వెలిమెల గ్రామాల ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు దూరమవుతాయని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు రాంబాబు గౌడ్, మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు, బీజేపీ సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ప్రవీణ్, రవి, నరసింహ, శంకర్ చారి, సత్యనారాయణ, రాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చీకటి ఒప్పందంతో కారు గుర్తుకు ఓటు

**- ఎంపీ, ఎమ్మెల్యే మధ్య రహస్య రాజీ**

**- గడ్డపోతారంలో కాంగ్రెస్ నాయకుల ఆరోపణ**

**- రఘునందన్ రావు దిష్టిబొమ్మ దహనం**



:-ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో చీకటి ఒప్పందం నేపథ్యంలోనే కారు గుర్తుకు ఓటు పడిందని గడ్డపోతారం కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మధ్య రహస్య రాజీ జరిగి బీఆర్ఎస్ పక్షానికి ఎక్స్ అఫీషియో ఓటు వినియోగించారని విమర్శించారు. ఇందుకు నిరసనగా బుధవారం జిన్నారం మండలం గడ్డపోతారం పురపాలక సంఘం పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఎంపీ రఘునందన్ రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్ సమాజానికి చెందిన అభ్యర్థిని అణచివేసే విధంగా రాజకీయ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకున్నారని విమర్శించారు. బీజేపీ ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ వర్గానికి చెందిన నీలం మధు సతీమణి నీలం కవితకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. బీజేపీ సభ్యుడిగా కొనసాగుతూ బీఆర్ఎస్‌కు అనుకూలంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఆరోపించారు. ఇప్పటికైనా బీజేపీ అధిష్టానం ఎంపీ రఘు నందన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం 1వ వార్డు కౌన్సిలర్ సంధ్యా ఇంద్రసేన, 4వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ ఎంపీ మాణిక్య రావు, సుంకబోయిన మహేష్, కృష్ణమోహన్, పుట్టి భాస్కర్, ఎల్లయ్యతో పాటు కాంగ్రెస్ యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సదస్సులో గీతం అధ్యాపకుడికి ఉత్తమ పత్ర అవార్డు



గీతం అధ్యాపకుల కృషి మరోసారి విద్యారంగ నిపుణుల ప్రశంసలను అందుకుంది. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లో అకౌంటింగ్ అండ్ ఫైనాన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.శ్రీధర్ ఫైనాన్స్ ట్రాక్ లో మొదటి స్థానం పొంది, ఉత్తమ పత్ర అవార్డును గెలుచుకున్నారు. బెంగళూరులోని క్రైస్ట్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇటీవల నిర్వహించిన వ్యాపార ఆవిష్కరణ, పరివర్తనపై అంతర్జాతీయ సమావేశం (×జఖీదీ×ు 2026)లో ఆయన ఈ ప్రశంసలందుకున్నారు. 'స్థిరమైన పరివర్తన, ఆర్థిక మార్కెట్లు: పర్యావరణ హిత సాంకేతిక సంస్థలలో ఐబీసీ పాత్ర' అనే శీర్షికన డాక్టర్ శ్రీధర్ సమర్పించిన పరిశోధనా పత్రం సమీక్ష మండలి మన్ననలను చూరగొంది. ఇది ఎంతో వాస్తవికంగా, లోతైన పరిశోధనతో, చక్కని భావ ప్రకటనలో ఎంతో స్పష్టంగా ఉందని ప్రశంసించింది. సదస్సు నిర్వాహక కమిటీ కూడా ఈ పత్రం విద్యాపరంగా అభిప్రాయాలను సూటిగా వెల్లడించిందని, సమావేశ ఇతివృత్తానికి సంబంధించిన ఔచిత్యానికి అనుగుణంగా ఉందని పేర్కొంది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తాతో సహా గీతం నాయకత్వం ఈ విజయాన్ని సాధించిన డాక్టర్ శ్రీధర్ ను అభినందించింది. ఇదే స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించమని ఆయనను ప్రోత్సహించింది.

గీతంలో వందేమాతరం 150వ వార్షికోత్సవం హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరుపుకున్నారు. వందేమాతరం పూర్తి గీతాన్ని సామూహికంగా పాడారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రేరేపించిన, జాతీయ ఐక్యత, మాతృభూమి పట్ల భక్తికి ప్రతీకగా నిలిచిన జనాదరణ పొందిన కూర్పుకు ఈ కార్యక్రమం ద్వారా నివాళులర్పించారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన దేశవ్యాప్త ఉత్సవాలలో భాగంగా ఈ వేడుకలను నవంబర్ 2025 నుంచి నవంబర్ 2026 వరకు ఏడాది పొడవునా జాతీయ గీతం స్మారకోత్సవం నిర్వహిస్తున్న విషయం విదితమే. భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం, దేశభక్తి పట్ల తమ గౌరవాన్ని పునరుద్ఘాటిస్తూ గీతం అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నీటి సమస్యకు పరిష్కారం

**- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్**

**- వార్డు కౌన్సిలర్ మద్ది సోనీ శేఖర్ రెడ్డి**



తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గుమ్మడిదల మున్సిపాలిటీ ముందస్తు చర్యలు చేపట్టింది. దోమడుగు 9వ వార్డులో నిలిచిపోయిన బోర్ కారణంగా స్థానికులు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ చర్యలు తీసుకున్నారు. వార్డు కౌన్సిలర్ మద్ది సోనీ శేఖర్ రెడ్డి అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించి బోర్‌ను మరింత లోతుగా ప్రెస్సింగ్ చేయించి అవసరమైన మరమ్మతులు పూర్తి చేశారు. దీంతో నీటి సరఫరా పునరుద్ధరించబడింది. వేసవిలో ఎలాంటి సమస్యలు రాకుండా అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు రాజశేఖర్, కుమార్ గౌడ్, మురళి, కత్తుల రమేష్, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్, ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో ముందడుగు

**- రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



-స్వయం ఉపాధి ద్వారా యువత ఆర్థికంగా ఎదగాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సూచించారు. గుమ్మడిదలకు చెందిన ఆంజనేయులు, ఆనంద్‌ల నూతన ఆటోలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకే పరిమితమవకుండా స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు. చిన్న వ్యాపారాలు, సేవారంగంలో కష్టపడి పనిచేస్తే స్థిరమైన ఆదాయం సాధించడంతో పాటు కుటుంబ స్థితిగతులు మెరుగుపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మంద భాస్కర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, ఆటో యూనియన్ అధ్యక్షుడు శివ, దాసరి బుచ్చయ్య, నవీన్ యాదవ్, విగ్నేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

డివిజన్ పరిధిలోని నూతన కాలనీల అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం నిధులు మంజూరు



చేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని నందన్ ప్యారడైజ్ కాలనీలో చేపట్టనున్న అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**- భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి**

**- సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ని కలిసిన వినతి పత్రం అందజేసిన సింధు ఆదర్శ్ రెడ్డి**

భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి బుధవారం సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన ని మర్యాదపూర్వకంగా కలసి పలు ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. బొంబాయి కాలనీ రైతు బజార్ టెండర్ కమ్ ఓపెన్ ఆక్షన్‌లో పాల్గొన్న సింగిల్ బిడ్ షాపుల కేటాయింపుపై చర్చించారు. టెండర్ ప్రక్రియలో సింగిల్ బిడ్ షాపులు కేటాయించబడవని ముందుగా స్పష్టంగా తెలియజేయలేదని, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకుని నిరాశకు గురయ్యారని వివరించారు. అందువల్ల సింగిల్ బిడ్ షాపులను వచ్చిన వారికి కేటాయించాలని కోరారు. అదేవిధంగా టెండర్‌లో పొందుపరచని 22 షాపులకు తక్కువ ధర నిర్ణయిస్తే, ఆ షాపులను మహిళా స్వయం సహాయక సంఘాలు, ఆర్థికంగా బలహీన మహిళలకు కేటాయిస్తామని తెలిపారు. స్టాండింగ్ కమిటీ ఆమోదించిన మిగతా 33 షాపులకు కూడా త్వరితగతిన



టెండర్ నిర్వహించాలని కోరారు. బొంబాయి కాలనీ కమ్యూనిటీ హాల్‌కు బొంబాయి కాలనీ మరియు ఫెన్సింగ్ ఏరియా కాలనీలు సమీపంలో ఉండటంతో స్థానిక ప్రజలకు అనుకూలంగా ఉండేలా ధర నిర్ణయించాల్సిందిగా సూచించారు. ఇటీవల కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఆమోదించిన ఎంఎంటీఎస్ నుండి అన్నమయ్య ఎన్‌క్లేవ్ వరకు బీటీ రోడ్డు పనులను వేగవంతం చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా అమీన్‌పూర్ సర్కిల్ కార్యాలయాన్ని రామచంద్రాపురం సర్కిల్ పరిధిలోని ఎంఫీడీవో కార్యాలయానికి మార్పిడి చేయాలని కోరారు. ఇలా మార్చడం ద్వారా ప్రజలకు సులభంగా చేరుకునే అవకాశం కలిగి, అన్ని సేవలు ఒకే ప్రదేశంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ విషయమై రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్య తో కలిసి కమిషనర్ కి ప్రత్యేకంగా వినతిపత్రం అందజేశారు. కమిషనర్ శ్రీజన సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పేర్కొన్నారు.

# సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర మరింత పెరగాలి

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**




సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర అభినందనీయమని, రాబోయే రోజుల్లో వారి పాత్ర మరింత పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో పదవ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, సంపూర్ణ విశ్వాసంతో పరీక్షలు రాయాలని కోరారు. గత దశబ్ద కాలంగా నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు సొంత నిధులతో పరీక్ష సామాగ్రి తో పాటు మోటివేషనల్ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు కృష్ణ, గోపాల్, ఉపేందర్ రెడ్డి, రాములు, బిజీలీ రాజు, నాయకులు శ్రీకాంత్, దాసు, చంద్రశేఖర్, జ్ఞానేశ్వర్, యాదగిరి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సోమ్ల నాయక్, క్షత్రియ యూత్ ఫెడరేషన్ ప్రతినిధులు రాజు, ప్రశాంత్ వర్మ, రాము, రామరాజు, కెవిఎస్ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా తీగలనాగరం చెరువు - పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్







**- రూ.ఒక కోటి 30 లక్షలతో చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

బీరంగూడ డివిజన్ పటేల్ గూడ పరిధిలోని తీగలనాగరం చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. చెరువు పరిధిలో ఒక కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఫెన్సింగ్ నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటేల్ గూడ పరిధిలోని వివిధ కాలనీల ప్రజల సౌకర్యార్థం చెరువు అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే బండ్ పనులు పూర్తి కావడం జరిగిందని తెలిపారు. చెరువు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ వేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చెరువుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానంద్, హెచ్ఎండబ్ల్యూఎస్ ఇరిగేషన్ ఈఈ మల్లేష్, డిఈ రాజశేఖర్, ఏఈ గులాం, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్, మంచినీరు, పరిశుభ్రత అంశాలకు ప్రథమ ప్రాధాన్యత

**- బల్దియా పరిధిలోని ప్రతి ఇంటికి స్వచ్ఛ జలాలు**

**- ప్రతి కాలనీలో పచ్చదనం పారిశుధ్యానికి పెద్దపీట**

**- ప్రతిరోజు సాయంత్రం నుండి తెల్లవారుజాము వరకు వీధి దీపాలు వెలగాల్సిందే**

**- అనధికార హోర్డింగులు తక్షణమే తొలగించండి**

**- ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించండి**

**- అమీన్ పూర్, పటాన్ చెరు బల్దియా సర్కిల్ అధికారులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం**



నూతనంగా ఏర్పాటైన పటాన్ చెరు, అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిళ్ల పరిధిలోని ప్రతి కాలనీలో విద్యుత్, మంచి నీరు, పారిశుద్ధ్యం అంశాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకు అనుగుణంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రతి రోజు క్షేత్రస్థాయిలో పర్యటించాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పటాన్ చెరు, అమీన్ పూర్ సర్కిల్ బల్దియా అధికారులు, హెచ్ఎండబ్ల్యూఎస్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు సర్కిల్ల పరిధిలో గల తెల్లాపూర్, ముత్తంగి, పటాన్ చెరు, జెపి కాలనీ, అమీన్ పూర్, బీరంగూడ, రామచంద్రాపురం, భారతినగర్, బొల్లారం డివిజన్లో పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. రాబోయే వేసవి కాలానికి అనుగుణంగా రెండు సర్కిళ్ల పరిధిలోని ప్రతి కాలనీకి మంచినీరు ఇబ్బంది లేకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. నూతన కాలనీలకు సైతం స్వచ్ఛ జలాలు అందించేలా కొత్త పైపు లైన్ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. లో ఓల్టేజ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన పక్షంలో నూతన సబ్స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. పచ్చదనం పారిశుధ్య అంశంపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి కాలనీలో తప్పనిసరిగా రోడ్లు శుభ్రపరచడంతో పాటు, విధిగా చెత్తను సేకరించేలా చూడాలని కోరారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఏర్పాటుచేసిన హోర్డింగులను తక్షణమే తొలగించాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభించాలని సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించినప్పుడే నిజమైన ప్రజాపాలన అందించినట్లు అవుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులు సైతం కేటాయించి అభివృద్ధిని పరుగులు పెట్టిద్దామని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రదీప్ కుమార్, జ్యోతి రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ జీఎం శ్రీనివాస్, విద్యుత్ శాఖ డీఈ భాస్కరరావు, తహసీల్దార్లు వెంకటేష్, సరస్వతి, శానిటేషన్ డీఈ కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్.. మార్చి 1 నుంచి స్టార్ట్.. రూట్ ఇదే..




ఏపీ, తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్. మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి రానుంది. తమిళనాడులోని నాగర్‌కోయిల్ నుంచి హైదరాబాద్‌లోని చర్లపల్లి వరకు సర్వీసులు అందించనున్న అమృత్ భారత్ ట్రైన్‌ను ప్రధాని మోదీ మార్చి 1న ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన వివరాలు..

తెలుగు రాష్ట్రాలకు ప్రజలకు రైల్వేశాఖ మరో గుడ్ న్యూస్ అందించింది. మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ తెలుగు రాష్ట్రాల ప్రజలకు అందుబాటులోకి రానుంది. మార్చి 1వ తేదీన తమిళనాడులోని మధురై వేదికగా నాలుగు కొత్త రైలు సర్వీసులను ప్రధాని మోదీ పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే ముహూర్తం ఫిక్స్ అయింది. మంగళూరు సెంట్రల్-రామేశ్వరం-మంగళూరు సెంట్రల్ ఎక్స్‌ప్రెస్, తాంబరం-మంగళూరు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, కోయంబత్తూర్-ధనాబాద్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు నాగర్‌కోయిల్-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా మోదీ ప్రారంభించనున్నారు.

కొత్త స్టేషన్లు ప్రారంభం

అలాగే దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద కొత్తగా అభివృద్ధి చేసిన 8 స్టేషన్లను మోదీ మార్చి 1వ తేదీన మధురై నుంచి జాతికి అంకితం చేయనున్నారు. త్వరలో తమిళనాడు ఎన్నికల నేపథ్యంలో తమిళనాడు నుంచి ఈ రైళ్లను మోదీ ప్రారంభించడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ రైళ్ల టైం షెడ్యూల్, రూట్, ఏయే స్టేషన్లలో ఆగుతాయనే దానిపై రైల్వేశాఖ ఇంకా వివరాలు వెల్లడించలేదు. త్వరలోనే వాటికి సంబంధించిన పూర్తి వివరాలను రైల్వేశాఖ ప్రకటించే అవకాశముంది. తాంబరం-మంగళూరు ూాదీ ఎక్స్‌ప్రెస్ మంగళూరు జంక్షన్ నుండి వారానికోసారి సర్వీసులు అందించనుంది.

చర్లపల్లి నుంచి అమృత్ భారత్

గత నెల జనవరి 27వ తేదీన చర్లపల్లి-తిరువనంతపురం నార్త్ వీక్లీ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభమైంది. ఈ రైలు తెలంగాణ, ఏపీ, కేరళ, తమిళనాడు రాష్ట్రాలను కలుపుతుంది. మంగళవారం ఉదయం 7.15 గంటలకు చర్లపల్లి నుంచి బయల్దేరుతుంది. తర్వాతి రోజు 14.45 నిమిషాలకు తిరువనంతపురం చేరుకుంటుంది. నల్లగొండ, మిర్యాలగూడ, గుంటూరు, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, చెన్నై ఎగ్మోర్, తిరుచీ, మధురై, కొల్లం స్టేషన్లలో ఇది ఆగుతుంది. ఇందులో నాన్ ఏసీ స్లీపర్, జనరల్, ప్యాంట్రీ కార్ కోచ్‌లు ఉన్నాయి. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల మీదుగా పలు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తోండగా.. ఇప్పుడు మరో ట్రైన్ ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది.

# అక్కడ కొనుగోలు చేసిన హెల్మెట్లు 70 శాతం నకిలీవేనట.. షాకింగ్ న్యూస్ వెల్లడి!



అక్కడ కొనుగోలు చేసిన హెల్మెట్స్ అన్ని కూడా 70 శాతం వరకు నకిలీవేనట. దీనిపై షాకింగ్ నివేదిక వెల్లడైంది. రోడ్డు ప్రమాదాలలో మరణాల రేటును తగ్గించేందుకు హెల్మెట్లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రపంచంలోని వాహనాలలో దాదాపు 1% భారతదేశంలోనే ఉన్నాయని..

: భారతదేశంలో రోడ్డు ప్రమాదాలు, మరణాలను తగ్గించడం ప్రభుత్వం, పరిశ్రమ రెండింటి దృష్టి. రోడ్డు ప్రమాద మరణాలను నివారించడానికి దేశవ్యాప్తంగా వివిధ చర్యలు తీసుకుంటున్నారు. ఈ విషయంలో ప్రముఖ హెల్మెట్ తయారీదారు స్టీల్‌బర్డ్ హెల్మెట్స్, ౧=ూాశ ఉ రోడ్ సేఫ్టీ చీ+ూ, సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జూ×=-జ==×) సహకారంతో ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో రోడ్డు భద్రత కేవలం ట్రాఫిక్ నియమాలకే పరిమితం కాదని, ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళిక, సాంకేతికత, చట్ట అమలు, పౌర బాధ్యతలకు సంబంధించిన ఉమ్మడి అంశం అని చెప్పారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐక్యరాజ్యసమితి రోడ్డు భద్రత ప్రత్యేక రాయబారి జీన్ టాడ్ట్ భారతదేశం ఇటీవలి చొరవలను ప్రశంసించారు. అయితే క్షేత్ర స్థాయిలో కఠినమైన అమలు అవసరాన్ని కూడా తెలియజేశారు. ప్రపంచంలోని వాహనాలలో దాదాపు 1% భారతదేశంలోనే ఉన్నాయని, కానీ ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల మరణాలలో దాదాపు 15% ఇక్కడే ఉన్నాయని చెబుతున్నారు. ప్రాణాలను కాపాడటానికి హెల్మెట్లు అత్యంత ప్రభావవంతమైన మార్గంగా ఆయన అభివర్ణించారు. సురక్షితమైన హెల్మెట్లు మాత్రమే ప్రాణాలను కాపాడగలవని అన్నారు.

70% హెల్మెట్లు నకిలీవే

గత సంవత్సరం ఢిల్లీలో అమ్ముడైన హెల్మెట్లలో దాదాపు 70% నకిలీవని జీన్ టాడ్ట్ షాకింగ్ వెల్లడి చేశారు. దీనిని నకిలీ వ్యాక్సిన్లతో పోల్చి, నకిలీ వ్యాక్సిన్లు ప్రాణాంతకం అయినట్లే ఈ నకిలీ హెల్మెట్లు కూడా ప్రమాదకరమని అన్నారు.

ఢిల్లీలో మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన:

ఢిల్లీలో గత ఐదు సంవత్సరాల డేటాను ఉటంకిస్తూ, మోటార్ సైకిల్ ప్రమాదాల మరణాలు 38% పెరిగాయని జీన్ టాడ్ట్ పేర్కొన్నారు. భారతదేశం రోడ్డు మరణాలను 50% తగ్గించాలంటే, ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం కలిసి పనిచేయాలని స్టీల్‌బర్డ్ హైటెక్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ కపూర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రతి ద్విచక్ర వాహన తయారీదారుడు ప్రతి మోటార్ సైకిల్ తో పాటు రెండు నిజమైన సర్టిఫైడ్ హెల్మెట్లను అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చర్యలు ప్రారంభిస్తే ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో పనిచేస్తున్న నకిలీ హెల్మెట్ తయారీదారులను కేవలం 15 రోజుల్లోనే మూసివేయవచ్చని కూడా ఆయన అన్నారు.

డ్రైవర్‌తో పాటు వెనుకాల కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్లు ధరించే వరకు అలారం మోగించే ఆధారిత హెల్మెట్ సెన్సార్ల గురించి రాజీవ్ కపూర్ ప్రస్తావించారు. అదనంగా ఖూా- ఆధారిత వేగ పరిమితులు వంటి సాంకేతికతలు ప్రతిపాదించారు. ఇవి వాహనం నిర్దేశించిన వేగ పరిమితిని మించిపోతే వాహన వేగాన్ని స్వయంచాలకంగా నియంత్రిస్తాయి. ఈ కార్యక్రమంలో నాలుగు కీలక సాంకేతిక సెషన్‌లు ఉన్నాయి.

## ఘనంగా పేట ప్రభాస్ విన్ జన్మదిన వేడుకలు




:ప్రజా దండోర తెలుగు దినపత్రిక ఎడిటర్ డాక్టర్ పేట భాస్కర్ కుమారుడు ప్రభాస్ విన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కోరుట్ల పట్టణంలోని తన నివాసంలో బుధవారం స్నేహితులు, బంధువుల ఆనందాల మధ్య నూతన వధూవరులు ప్రభాస్ విన్ – అను లు కేక్ కట్ చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు స్నేహితులకు కేక్ తినిపించారు. ఈవేడుకలో బొల్లారం అరుణ్ కుమార్, పేట సాయి కుమార్, అనుదీప్, విష్ణు వర్ధన్, చిట్యాల రాజేష్, ప్రేమ్ కుమార్, మనోజ్, సందీప్, సంతోష్, మనోహర్, బాలే వివేక్ తదితరులు పాల్గొన్నారు

## విద్య అనేది విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేల ఉండాలి

**టి ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**చందూరి రాజిరెడ్డి**

విద్య అనేది విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేల ఉండాలని టి ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి అన్నారు. బుధవారం వెల్గటూర్ మండలం గుల్లకోట గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపధ్యాయుల వారి ఆత్మీయ ఆహ్వానం మేరకు బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, బి ఎడ్ కళాశాల అధ్యాపకులు తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ ను ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా చందూరి రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి ఏమి చెయ్యాలో చెప్పే కంటే, ఏమి చేయకూడదో చెప్పాలని, అదే విద్య యొక్క పరమార్థమని, విద్యార్థి మూర్తిమత్వానికి ప్రతీకయని, విద్యార్థులకి రాబోయే రోజుల్లో విద్య అంటే విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని





పెంపొందించేల బోధన ఉండాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం హాజరైన రాజేంద్రప్రసాద్ కు నూతన సంవత్సర (2026) క్యాలెండర్, డైరీ లను అందజేశారు. ఈ సందర్భంగా బి ఎడ్ కళాశాల అధ్యాపకులు తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, అధ్యక్షులు అబ్దుల్లా, జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు మామిడిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, పోచంపల్లి కొమురయ్య, లింగంపెల్లి లచ్చయ్య, అల్లే పరమేశ్వర్, కటుకం సురేందర్, రవి, సత్యనారాయణ, విజయ్, మహేందర్ రెడ్డి, సాయి, శ్రీధర్, దేవదాస్, కృష్ణారెడ్డి, గుల్లకోట పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. అలానే చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభ సమయంలో పాఠశాల పరిసరాలు ప్రకృతిలోకి తిరిగి వెళ్దాం అని మనో విజ్ఞాన శాస్త్రవేత్తలు అన్నట్లుగా పరిసరాలు, ప్రకృతి ఎంతో శోభాయమానంగా తీర్చిదిద్దారని కొనియాడారు .

## భోగ శ్రావణి పై ఫిర్యాదు: బీజేపీ రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన జగిత్యాల నేతలు




:హైదరాబాద్, ఫిబ్రవరి 25: జగిత్యాల బీజేపీ నేతలు బుధవారం హైదరాబాద్‌లో రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి టికెట్ల కేటాయింపులో అవకతవకలు, పార్టీ నిధుల దుర్వినియోగం తదితర అంశాలపై పలు ఆధారాలతో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎంపీ ధర్మపురి అరవింద్ అండదండలతో పార్టీని సొంత జాగీరుగా భావిస్తూ సీనియర్ నాయకులు, కార్యకర్తలను అవమానాలకు గురిచేస్తూ పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో గెలిచే అభ్యర్థులకు టికెట్లు ఇవ్వకుండా సర్వే పేరుతో కట్టుకథలు చెప్పి తమ అనుచరులకు టికెట్లు కేటాయించిందని వివరించారు. తాను కేటాయించిన అభ్యర్థుల్లో చాలా మందికి డిపాజిట్ కూడా దక్కలేదని రాష్ట్ర అధ్యక్షుడికి తెలిపారు. అలాగే మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్ర పార్టీ కేటాయించిన నిధుల్లో కార్యకర్తలకు ఇవ్వకుండా సుమారు కోటి రూపాయల వరకు అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, అన్ని విషయాలపై సమగ్ర విచారణ జరిపి భోగ శ్రావణిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడిని పూల బొకే మరియు శాలువాతో సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ముదుగంటి రవీందర్ రెడ్డి, రెబల్ కౌన్సిలర్లు అరవ లక్ష్మి, ఏసీఎస్ రాజు, సీపెల్లి రవీందర్, సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్, సీనియర్ నాయకులు చీటీ చంద్రశేఖర రావు, చంధ సుగుణాకర్ రావు, అక్కినపల్లి రవీందర్, ఆంకర్ సుధాకర్, అల్లలా భగవంతరావు, బలేటి శ్రీనివాస్, నవ్వుతూ సురేష్, కుర్మచలం సతీష్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



:

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా బుధవారం జగిత్యాలలోని ఎస్.కె.ఎన్.ఆర్ (బాలుర) జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు.

పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే అంశాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని




ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

పరీక్షా కేంద్ర పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు విషయాన్ని అధికారులు కచ్చితంగా పాటించాలని సూచించారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని కోరారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో బాధ్యతగా నిర్వహించాలని సూచించారు.

ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో ఒకే విధమైన ప్రమాణాలు పాటించాలని తెలిపారు. వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని, విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షలు పూర్తయ్యే వరకు సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

## సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆర్జీత్రీ వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆర్జీ 3 జనరల్ మేనేజర్ మధుసూదన్ మరియు ఏ ఎల్ పి జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు తో కలిసి బత్తుల శంకర్ ఆవిష్కరించారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆర్జీ 3 తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పన్నూరు గ్రామ ఉపసర్పంచ్ కావేటిమల్లేశ్వరి, ఎస్సీ ఎస్టీ నాయకులు ఓసిపి టు పిట్ పి సెక్రెటరీ బోటుకు కుమార్. ఏ ఎల్ పి ఫిట్ సెక్రటరీ శంకర్ దయాల్ శర్మ, ఆర్ జి త్రీఆర్గనైజర్ సెక్రెటరీ విజయ్ కుమార్, ఆర్ జి 3 ఆర్గనైజింగ్ సెక్రెటరీ పేగ శైలజ, కనుకుంట్ల బానేష్, కల్లేపల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు .

## సింగిల్ యుజ్ ప్లాస్టిక్ నిషేధంపై పోరాటం

**న్యాయవాది మధుసూదన్ రెడ్డి పోస్ట్ కార్డు ఉద్యమం**



:సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించాలని జగిత్యాలకు చెందిన ప్రముఖ న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఉద్యమం చేస్తున్నారు. మధుసూదన్ రెడ్డి కి 2025 మే లో క్యాన్సర్ వచ్చినట్లు నిర్ధారణ అయ్యింది. అప్పటి నుండి బసవ తారకం హాస్పిటల్ లో చికిత్స చేసుకుంటు క్యాన్సర్ గూర్చి పోరాటం చేస్తున్నారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం గూర్చి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి లకు వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. అదేవిధంగా ఈ వ్యాధి బారిన ఇతరులు పడకుండా చర్యలు చేపట్టాలని, పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. జగిత్యాలలోని విద్యాసంస్థలు, న్యాయవాదుల ద్వారా ఇప్పటికి పది వేల పోస్ట్ కార్డుల ద్వారా సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కోసం మధుసూదన్ రెడ్డి ఉద్యమం చేస్తున్నారు.

## మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



గొల్లపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోందని ప్రిన్సిపల్ సుంకరి రవి కుమార్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 28వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలలో ప్రత్యేక సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం పాఠశాల పనివేళల్లో సంప్రదించాలని ఆయన కోరారు.

## జగిత్యాలలో అంబేద్కర్ విగ్రహం ఎత్తుకెళ్లిన ఘటన పోలీసుల వేగవంతమైన చర్యలు



:జగిత్యాల పట్టణంలోని హనుమాన్‌వాడ ప్రాంతంలో ఉన్న బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు, కౌన్సిలర్ కూతురు శేఖర్ తదితరులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ గారికి సమాచారం అందించి విగ్రహాన్ని ఎత్తుకెళ్లిన వారిని త్వరగా గుర్తించాలని సూచించారు. అందుకు అనుగుణంగా వెంటనే చర్యలు చేపట్టిన పోలీస్ విభాగం సంఘటన స్థలాన్ని పరిశీలించి, అనుమానితులను విచారించి విగ్రహాన్ని ఎత్తుకెళ్లిన వారిని గుర్తించింది. అనంతరం అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి అదే స్థలంలో తాత్కాలికంగా ఏర్పాటు చేశారు.

ఈ ఘటనపై తక్షణమే స్పందించి పోలీస్ శాఖను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారికి స్థానిక వార్డు నాయకులు, ప్రజలు, అంబేద్కర్ సంఘం సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# దోమలపై దండయాత్ర నిర్వహించిన బిజెపి నాయకులు

**దోమల నియంత్రణపై పూర్తిగా గాలికి వదిలేసిన అధికారులు**

నిజాంపేట సర్కిల్ పరిధిలోని నిజాంపేట్ భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఇంటి దగ్గర నుండి చెత్తను రోజు తీసుకెళ్లాలని దోమల సమస్యను పరిష్కరించడానికి రోజు ఫాగింగ్ చేయాలని దంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ నిజాంపేట శాఖ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి జిహెచ్ఎంసి నిజాంపేట సర్కిల్ లోని బండారి లేఅవుట్ కాలనీలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ కాలనీలో పోయిన ఏ రోడ్డు చూసిన చెత్త ఎక్కడపడితే అక్కడ ఉంటుందని గత కొంతకాలంగా చెత్త తీసుకపోవడానికి కూడా చెత్త టాక్టర్లు రావడంలేదని వీటివల్ల చెత్త పేరుకొని దోమలు అధికమవుతున్నాయని దోమల అధికమవడంతో ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని తెలిపారు అధికారులు కార్పొరేషన్ లో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమస్యలు పరిష్కరించడంలో డిప్యూటీ కమిషనర్ ,



వివిధ శాఖల అధికారులు అలసత్వం వహిస్తున్నారన్నారు. చెత్తను రోజు తరలించాలని కాలనీలలో దోమల నివారణకు రోజు పాగింగ్ చేయాలన్నారు . కాలనీ సమస్యలు పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రజల తో కలిసి సర్కిల్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహిస్తమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, సెక్రెటరీ సతీష్ కృష్ణ, బీజేవైఎం అధ్యక్షులు ఎన్ ఆర్ కె ముదిరాజ్, ఉపాధ్యక్షులు సాయికిరణ్, సిద్దు,ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు జోసెఫ్ ఇతర నాయకులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు

# పసి బిడ్డను హత్య చేసిన అగ్రకుల దురహంకారులను వెంటనే కఠినంగా శిక్షించాలి

**చిన్నారిని హత్య చేసిన వారిని రక్షించకుండా హంతకులపై సీఎం నోరు విప్పాలి**

**హంతకులందరిని తక్షణమే రిమాండ్ చేయాలి**

నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ మూడు కోతుల బొమ్మ దగ్గర నాగర్ కర్నూల్ లో చిన్నారి గొంతుపై కాలుతో తొక్కి చంపిన వారిని వెంటనే శిక్షించాలని మరణించిన చిన్నారికి శాంతించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించడం జరిగింది .నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డి సతీష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కన్నిరెడ్డి తుకారం రెడ్డి మరికొందరిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతోపాటు హత్యా నేరం కింద కేసు నమోదు చేసి 8మంది హంతకులను తక్షణమే రిమాండ్ చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రగతి నగర్ మూడు కోతులు బొమ్మ దగ్గర కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించడం జరిగింది

హంతకులందర్నీ తక్షణమే అరెస్టు చేయాలని కేసు నమోదు చేయాలని అగ్రకుల పెత్తందారుల ఆగడాలు నశించాలని నినాదాలు చేశారు .ఈ నిరసన కార్యక్రమానికి బాచుపల్లి మండల ప్రజాసంఘాల కన్వీనర్ బి వెంకటరామయ్య, ప్రగతి యూత్ అసోసియేషన్ (పి వై ఏ) ఎగ్జిక్యూటివ్ నెంబర్ ప్రియాంక, పవన్, ప్రవీణ్, ధనుష్, మార్క్స్ కెవిపిఎస్ మేడ్చల్ జిల్లా నాగనిగళ్ళల బాలపీరు రజక సంఘం మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి పెద్దాపురం భాస్కర్ సిఐటియు సీనియర్ నాయకులు వెంకటరాజ్యం పాల్గొని మాట్లాడుతూ పండగలు ఉత్సవాలలో కులవివక్ష అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య కులవిద్వేషాలు సృష్టించడం, దేవుడి దగ్గర అందరూ సమానము కాదని అహంకారము ప్రదర్శించడంవల్ల ఈ ఘటన జరిగిందన్నారు దేవుని దగ్గరికి వెళ్లడానికి 100 రూపాయలు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి, చెల్లిస్తాం కానీ రషీదు ఇవ్వండని అడిగినందుకు సుమారు మూడున్నర గంటలపాటు గణేష్ అనే రజక యువకుడిని చితక బాధారని చెప్పారు. తన భర్తను కొట్టవద్దని తన తమ్ముడిని కొట్టవద్దని గణేష్ అక్క కీర్తి భార్య మౌనిక ఎంతగా బ్రతిమిలాడిన కాళ్లు మొక్క డానికి ప్రయత్నం చేసిన కాళ్లతో తన్నారు తప్ప కనికరించలేదు రెండు నెలల పసిబిడ్డ ఉంది నా భర్తను కొట్టకండి చంపకండి అని వేడుకున్న చివరికి ఏమాత్రం కనికరం లేకుండా అమానవీయంగా మానవ మృగంలా రెండు నెలల





పసిబిడ్డపై కూడా కాలితో తన్ని క్రూరంగా పసిబిడ్డను హత్య చేశారని చెప్పారు ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు సంఘటన ఈ నెల 18న జరిగితే పోలీసులు బాధితులే అగ్రకుల పెత్తందారులపైన దాడి చేసినట్లుగా బాధితులపై కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు బాధితులను వెంటబడి వెంబడించి దాడి చేసి బూతులు తిట్టి కాలుతో తన్ని పసిబిడ్డను హత్య చేసిన హంతకులను మాత్రం పోలీసులు ఒక కంటకనిపెట్టారని చెప్పారు చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పే పోలీసులు హంతకులకు న్యాయం బాధితులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు .బాధితులకు న్యాయంచేసే క్రమంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. డిఎస్పీ శ్రీనివాస్ ముందు హంతకులపై కేసు నమోదు చేయాల్సి ఉండగా బాధితులపై కేసు పెట్టారని చెప్పారు. 8 మందిపై ఫిర్యాదు చేస్తే నలుగురిని మాత్రమే అరెస్టు చేశారని మిగతా వాళ్లను కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు ఉన్నాయన్నారు హత్య జరిగితే ముందస్తు మర్డర్ గా అటెంప్ట్ మర్డర్ గా కేసు నమోదు చేయడం విడ్డూరమన్నారు. హత్య జరిగిందని పసిబిడ్డను చంపారని క్లియర్ గా సభ్య సమాజం గుర్తించినప్పటికీ పోలీసులు గుర్తించలేదన్నారు సీఎం సొంత జిల్లాలో ఈ ఘటన జరిగితే ముఖ్యమంత్రి ఎందుకు మౌనం పాటిస్తున్నారని విమర్శించారు తక్షణమే సీఎం నోరు విప్పాలని డిమాండ్ చేశారు తక్షణమే హత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యూత్ అసోసియేషన్ సభ్యులు వంశీ శివ అజయ్ నందీశ్వర్ కరుణాకర్ మురళి వాసు బుచ్చిబాబు రక్షితు శివప్రసాద్ వినోద్ క్యాండీ కృష్ణవేణి సింధు కీర్తన కెవిపిఎస్ బాచుపల్లి మండల అధ్యక్షులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం పేద ప్రజల, కార్మికుల సమస్య పై పోరాడేది కమ్యూనిస్టు మాత్రమే.

**సిపిఐ మేడ్చల్ కార్యదర్శి ఇ. ఉమా మహేష్.**

నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రజల సమస్యల పై ప్రగతి నగర్ పంచవటి అపార్ట్మెంట్స్లో ఆవరణలో సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల సమితి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా సిపిఐ మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఇ. ఉమా మహేష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలో అనేక ప్రజా సమస్యలు వున్నాయి అని అన్నారు. ముఖ్యంగా చెత్త పెరుకపోవడం, చెరువులలో గుర్రపు డెక్కలు పెరగడంతో దోమలు బెడద పెరుగుతుంది అని గుర్తు చేశారు. వెంటనే దోమల నివారించే విదంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలో అనేక చోట్ల రోడ్డు , డ్రైనేజ్, వీధి దీపాల పనులు పెండింగ్లో వున్నాయని పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలనీ వారు డిమాండ్ చేశారు.




అలాగే గ్రంధాలయం ఏర్పాటు చేయాలని, రెవిన్యూ కార్యాలయానికి స్థలం కేటాయించారు, కానీ కార్యాలయం నిర్మాణం పెండింగ్లో ఉందని, నిజాంపేట్ సర్కిల్ కార్యాలయానికి స్థలం కేటాయించి నిర్మాణం చేయాలని వారు డిమాండ్ చేశారు. పై సమస్యలు వెంటనే పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి పోరాటం నిర్వహిస్తామని వారు హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశి యాదయ్య, కె. వాసు, పొన్నకంటి దస్తగిరి, శివారెడ్డి, కె. మల్లేష్, పి. సింధూరీ, పి. కవిత, నర్సమ్మ, కుమార్, చంద్రయ్య, నందు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్మికుల గతంలో ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు చేస్తూ డిమాండ్



అంగన్వాడీ కార్మికుల కు గతంలో గతంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా రెండవ రోజు సున్నిపెంటలోని స్టోర్స్ సెంటర్ నందు రిలే నిరాహార దీక్షల సందర్భంగా ఆ సంఘం అధ్యక్షురాలు కాశమ్మ ట్రెజరర్ వరలక్ష్మి మరియు ఏఐటియుసి నాయకులు ఓబులయ్య అన్వర్ భాష మల్లికార్జున తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని మరియు గ్రాడ్యుటి చట్టం వీరికి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా రక రకాల యాప్ల తీసుకొచ్చి పని భారం పెరిగినప్పటికీ పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని అన్నారు మరియు అంగన్వాడీ కార్మికులకు అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు ఈ నిరాహార దీక్షలు ఫిబ్రవరి 23 నుండి 27 వరకు కొనసాగుతాయని అప్పటికి ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని అలాగే మార్చి 2 నచలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టడానికి వెనకాడబోమని హెచ్చరించారు ఈ నిరాహార దీక్షలో ఈరోజు ఆ సంఘం అధ్యక్షురాలు కాశమ్మ, ట్రెజరర్ వరలక్ష్మి, లక్ష్మి ,వెంకటమ్మ ,మల్లేశ్వరి, ఓ లక్ష్మీ, మల్లేశ్వరి తదితరులతోపాటు 15 మంది పాల్గొన్నారు

# శ్రీశైలం దేవస్థానంలో చెంచుగిరిజనులకు ఉచిత స్పర్శదర్శనం



ప్రతీ నెలలోనూ ఒకరోజున చెంచుగిరిజనులకు ప్రత్యేకంగా ఉచిత స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయించడం జరిగింది. గత నెలలో ముక్కోటి ఏకాదశి రోజున (30.12.2026) ఈ కార్యక్రమం ప్రారంభించబడింది. ప్రతీ నెలలో కూడా చివరి బుధవారం రోజున చెంచు గిరిజన భక్తులకు ఈ ఉచిత స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా చెంచు భక్తులకు శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం ఉచితంగా దర్శించుకున్నారు. స్థానిక మేకలబండ, హాటకేశ్వరం, సున్నిపెంటలోని చెంచుభక్తులతో పాటు పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం హనుమాపురం తాండ, మాచర్ల మండలం బోధనంపాడు, దుర్గి మండలం తేరాల నుంచి కూడా చెంచు భక్తులు శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన చెంచు గిరిజనులకు దేవస్థానం ఉచిత వసతి, అల్పాహార, భోజన సదుపాయం కల్పించింది. అదేవిధంగా దర్శనానంతరం చెంచు భక్తులందరికీ దేవస్థాన అన్నపూర్ణా ప్రసాదవితరణ భవనంలో అన్నప్రసాదాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ రోజు ఉదయం చెంచుగిరిజన భక్తులు సంప్రదాయబద్ధంగా తప్పెట వాయిద్యాలతో, చెంచు నృత్యాలతో దర్శనానికి విచ్చేశారు. ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద దేవస్థానం అధికారులు వారికి ఆహ్వానం పలికారు. తరువాత కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ చెంచు భక్తులు శ్రీ భ్రమరాంబాదేవివారిని తమ కూతురిగా, శ్రీ మల్లికార్జునస్వామివారిని తమ అల్లునిడిగా భావిస్తారన్నారు. దేవస్థానంలో జరిగే ఆయా ఉత్సవాలలో గ్రామోత్సవం నందు ప్రత్యేకంగా చెంచుల సంప్రదాయ నృత్యాలను దేవస్థానం ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. అలాగే సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో దివ్య కల్యాణమహోత్సవానికి చెంచు భక్తులను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగిందన్నారు. శ్రీస్వామివారి ఉచిత స్పర్శదర్శనానికి చెంచుగిరిజన భక్తులను ఎంపిక చేయడంలో స్థానిక ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి వారి సహకారాన్ని తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమములో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# .తెలంగాణలో దూదేకుల ఫెడరేషన్ మంత్రి పొంగులేటి కి వినతి.



తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న దూదేకుల నూర్ భాషా కులస్తుల కొరకు ఫెడరేషన్ ను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులోని మినిస్టర్ నివాసం నందు కలవడం జరిగింది 2008 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి ఇచ్చిన జీవో నెంబర్ 125 ను అమలు చేయాలని ఆ జీవో కాపీ తో సహా వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఇందు కొరకు మంత్రి పొంగులేటి వెంటనే స్పందించి బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్ కు రిఫర్ చేయడం జరిగింది అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ ను దూదేకుల సంఘం ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది త్వరలో తెలంగాణ రాష్ట్ర దూదేకుల కులానికి ఫెడరేషన్ ఏర్పాటు జరగనున్నది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్, గౌరవ అధ్యక్షులు ఇమాం భాయ్, అమ్మపాలెం సర్పంచ్ షేక్ గాలిబ్ పాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం,రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖమ్మం షేక్ లతీఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండాయిగూడెం, జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహమ్మద్ సుభాని బాబు, సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై మంజీరా వాటర్ ట్యాంకర్ లు నిలపడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్న స్థానిక ప్రజలు

**హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులకు విన్నవించిన**

**స్పందించడం లేదన్న స్థానికులు**

**ప్రమాదాలకు కారణమవుతున్న వాటర్ ట్యాంకర్లు**







నిజాంపేట సర్కిల్ పరిధిలోనిప్రగతి నగర్ 276 డివిజన్ మోర్ సూపర్ మార్కెట్ దగ్గర ఉన్న మంజీరా ట్యాంక్ దగ్గర వాటర్ టాంకర్స్ రోజు రోడ్డుపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వాటర్ వర్క్స్ మేనేజర్ ను కలిసి వినతిపత్రం అందజేసి సమస్యను స్థానిక ప్రజలతో కలిసి తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేంద్ర యాదవ్ . అలాగే ట్రాఫిక్ సిఐ కి చెప్పడం జరిగింది ట్రాఫిక్ సీఐ టాంకర్స్ వాళ్ళతో మాట్లాడి సీక్వెన్స్ ప్రకారం ట్యాంకర్లను పెట్టుకొని నింపుకోవాలని ఎవరికి ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని చెప్పిన ట్యాంకర్ వాళ్ళు చెప్పిన రెండు రోజులు మాత్రం పాటిస్తున్నారు తర్వాత పాటించటం లేదన్నారు.. పలుమార్లు కాలనీవాసులు కలిసి ధర్నా చేసిన ఫలితం లేదని తెలిపారు . అందుకే ఈ విషయంపై జలమండలి ఖైరతాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ ని సంప్రదించడం జరిగిందని సార్ అందుబాటులో లేనందువలన అక్కడ సంబంధిత అధికారులకు లెటర్ ఇవ్వడం జరిగింది. జలమండలి ఖైరతాబాద్ అధికారులు కొత్తగా సైబరాబాద్ జలమండలి ఇన్చార్జి ని కలవమని చెప్పడంతో బుధవారం సైబరాబాద్ జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ ను కలిసి వినతిపత్రం అందజేశామని తెలిపారు. వారు సానుకూలంగా స్పందించి అక్కడి వారితో మాట్లాడి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తానని చెప్పరని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ కాలనీ వాసులు సురేంద్ర కుమార్ యాదవ్, శ్రీకాంత్, వాసుదేవ శర్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కర్ణాటక రాష్ట్రములో భక్త బృందాలతో సమన్వయ సమావేశం





నంద్యాల జిల్లా శ్రీశైలం ఫిబ్రవరి 25( గ్రామ దండోరా న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో ఉగాది మహోత్సవాలు 16.03.2026 నుండి 20.03.2026 వరకు జరుగనున్నాయి. ఉగాది పర్వదినం 19.03.2026 రానున్నది. ఈ ఉత్సవాలకు కర్ణాటక రాష్ట్రం నుండి ముఖ్యంగా ఉత్తర కర్ణాటక ప్రాంతం నుండి మహారాష్ట్రలోని షోలాపూర్, సాంగ్లీ తదితర ప్రాంతాల భక్తులు తరలివస్తారు. వీరిలో పలు ప్రాంతాల భక్తులు పాదయాత్రతో శ్రీశైలం రావడం విశేషం.

ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్రములోని భాగల్‌కోట్ జిల్లా తాలుకా కేంద్రమైన తేర్‌దాళ్‌లోని అల్లమప్రభు దేవస్థానములో భక్త బృందాలు మరియు స్వచ్ఛందసేవా సంస్థలతో సమన్వయ సమావేశం జరిగింది. ముందుగా ఉదయం గం.9.30 గంటలకు శ్రీస్వామిఅమ్మవార్ల ధర్మప్రచార రథయాత్ర బసవేశ్వర సర్కిల్ నుంచి అల్లమప్రభు దేవాలయం వరకు నిర్వహించబడింది. ఈ రథయాత్రలో అశేషభక్త జనులు దారి అంతా పూలు చల్లుతూ శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్ల నామాలను ఉచ్ఛరిస్తూ రథానికి స్వాగతం పలికారు.

ఆ తరువాత తేర్‌దాళ్ పట్టణంలో శ్రీ అల్లమ ప్రభు దేవాలయంలోని సమావేశ మందిరంలో మధ్యాహ్నం గం.12.00లకు సమావేశం ప్రారంభమైనంది.

ఈ సమావేశంలో శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చెన్నసిద్ధరామ శివాచార్య మహాస్వామివారు కూడా ఈ సమావేశంలో పాల్గొని అనుగ్రహభాషణం చేశారు.

ఈ సందర్భంగా జగద్గురు పీఠాధిపతి వారు ప్రసంగిస్తూ దేవస్థానం వారు భక్తుల సౌకర్యార్థమై ఆయా దర్శన ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. ఉగాది ఉత్సవాలలో ప్రతీరోజు వేలాది మంది భక్తులు ఆలయానికి రావడం జరుగుతోందన్నారు. భక్తులు అధికసంఖ్యలో ఉంటున్న కారణంగా ఉత్సవాల రోజులలో శ్రీస్వామివారి స్పర్శదర్శనానికి అవకాశం ఉండదన్నారు.

ఈ కారణంగా ఉత్సవరోజులలో దేవస్థానంవారు శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించడం జరుగుతోందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా భక్తుల సౌకర్యార్థమై దేవస్థానం ఈ విధానాన్ని అనుసరించడం జరుగుతోందన్నారు.

అయినప్పటికీ ఉత్సవాలకు ముందు 10 రోజులపాటు అనగా 06.03.2026 నుంచి 15.03.2026 వరకు రోజుకు నాలుగు విడతలుగా దేవస్థానం వారు నిర్దిష్ట వేళలో స్పర్శదర్శానానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు.

భక్తులు దేవస్థానం నిర్దేశించిన రోజులలో శ్రీస్వామివారి స్పర్శదర్శనాన్ని చేసుకోవచ్చునని అన్నారు.

ఇంకా పీఠాధిపతివారు మాట్లాడుతూ భక్తులందరు కూడా సంయమనం పాటిస్తూ శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోవాలన్నారు. అదేవిధంగా దేవస్థానం కల్పించిన ఆయా సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా భక్తులందరు కూడా దేవస్థానానికి సహకరించాలన్నారు. పాదయాత్ర చేసే భక్తులు ఆరోగ్యంపట్ల కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు మరియు ఉత్సవాలు విజయవంతం చేసేందుకు భక్తులందరూ కూడా సహకరించాలన్నారు. అలాగే అటవీశాఖ విడుదల చేసిన పాదయాత్రికులు చేయవలసినవి ఉ చేయకూడనవి నియమాలను కూడా భక్తులకు వివరించి చెప్పారు. అలాగే శ్రీశైలక్షేత్రాన్ని స్వచ్ఛ శ్రీశైలక్షేత్రంగా ఉంచాలని అన్నారు.

అంతకు ముందు శ్రీశైలదేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు ప్రసంగిస్తూ శ్రీశైలక్షేత్ర సంస్కృతీ సంప్రదాయాలలో కన్నడ ప్రాంతానికి ఎంతో విశిష్టస్థానం ఉందని తెలుపుతూ, కన్నడ భక్తులు శ్రీభ్రమరాంబాదేవివారిని తమ ఆడపడుచుగా, శ్రీమల్లికార్జునస్వామివార్లను తమ అల్లునిగా భావిస్తారన్నారు.

ఇటీవల కాలంలో 11 రోజులపాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా జరిపించబడ్డాయని, ఇదే పంథాలో ఉగాది మహోత్సవాలను కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు.

అదేవిధంగా ఎప్పటి వలే కాలిబాట మార్గములో భక్తులకు దేవస్థానం మంచినీటి సరఫరా మొదలైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు ముఖ్యంగా కాలిబాటలో వచ్చే భక్తులకు అవసరమైన మంచినీరు,మార్గమధ్యంలో దాతల సహకారంతో అన్నదాన ఏర్పాట్లను చేస్తున్నట్లుగా పేర్కొన్నారు.

సామాన్య భక్తుల సౌకర్యార్థం క్షేత్రపరిధిలోని ఆరుబయలు ప్రదేశాలలో విశాలమైన జర్మన్ షెడ్లను, చలువ పందిర్లను వేయడం జరుగుతుందని, భక్తులందరు ఈ చలువపందిర్లలో సేద తీరవచ్చన్నారు.

అదేవిధంగా క్షేత్రంలో పలుచోట్ల స్నానపు గదులను, మూత్రశాలలను, మరుగుదొడ్లను భక్తులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. భక్తులు వీటిని వినియోగించుకోవచ్చునని పేర్కొన్నారు.

ఇక పాతాళగంగలోనూ, క్షేత్రపరిధిలో పలుచోట్ల షవరుబాతులకు ( జల్లు స్నానాలకు) ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

ఉగాది మహోత్సవాలలో పలు భక్తబృందాల వారు క్షేత్రపరిధిలో అన్నదానాలు చేయడం జరుగుతోందన్నారు. అన్నదానం చేసే భక్త బృందాల వారికి దేవస్థానం తరుపున సంపూర్ణ సహాయ సహకారాలను అందించడం జరుగుతోందన్నారు.

ఈ సమావేశంలో సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, పర్యవేక్షకులు ఆర్. మల్లికార్జున, సహాయ సంపాదకులు కె. సత్య బ్రహ్మాచార్య, పలువురు అర్చకస్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సమావేశంలో కర్ణాటకలోని పలు ప్రాంతాలకు చెందిన పాదయాత్ర భక్త బృందాల ప్రతినిధులు, స్వచ్ఛందసేవా సంస్థ ప్రతినిధులు మొత్తం 20 బృందాలు పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న రొట్టెల శ్రీనివాస్ దంపతులు

**ప్రతి ఇంటి నుండి భద్రాచల రామునికి గోటి తలంబ్రాలు వెళ్ళాలి**

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**





కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని భద్రాచల రామయ్య కళ్యానానికి మేము సిద్ధం అంటూ రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామభక్తిని చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ దంపతులు. వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు కు తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ మన చేతులతో ఓలిచి అందించే ఈ తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల సీతారాముల కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఈ గోటి తలంబ్రాలలో పాల్గొలన్నారు. గోటి తలంబ్రాలు కావాలనుకునే వారు రామకోటి కార్యాలయంలో తీసుకోవాలని పిలుపునిచ్చారు.


**వైకుంఠధామాన్ని పునరుద్ధరణ**

**పనులను చెప్పట్టిన పరిరక్షణ కమిటీ**



నిజాంపేట సర్కిల్ ఎరిధిలోని ప్రగతి నగర్ 276 డివిజన్ లోని వైకుంఠధామ పనుల పునరుద్ధరణపనులను పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టినట్టు కాంగ్రెస్ నాయకులు ఆలేటి శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా వైకుంఠధామాన్ని పునరుద్ధరణ పనులను చెప్పట్టిన పరిరక్షణ కమిటీ సభ్యులు ఆలేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీల కతీతంగా వైకుంఠధామంలో బోర్ రిఫ్రెషింగ్, న్యూ మోటార్,పూల మొక్కలు, ల్యాండ్ స్కేప్ ప్లాంటేషన్, గ్రీన్ బెల్ట్, నందన వనంలా తీర్చిదిద్ధ డానికి ల్యాండ్ స్కేప్ ప్లాంటేషన్ వాళ్లకు వైకుంఠ ధామాన్ని డెవలప్మెంట్ కు ఇవ్వడం జరిగినదని ఒక నెల వ్యవదిలో వారు వైకుంఠదామాన్ని కంప్లీట్ చేసి వాడుకలోకి తెస్తామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ కన్వీనర్ చల్లా సుధీర్ రెడ్డి, ఇంద్రజిత్ , అరవింద్ నాయుడు, రాములు నాయక్,రవీందరరెడ్డి, తులసిదాస్, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (25.02.2026) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.

వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# పేదల కాలనీలంటే ఇంత నిర్లక్ష్యమా?

# బిజెపి బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు

### రోడ్లు తువ్వారు రోడ్లు వేయడం మరిచిన అధికారులు

నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి పరిధిలోని సాయి నగర్ ప్రాంతంలో తీవ్ర తాగునీటి సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో బిజెపి ఆధ్వర్యంలో బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు,స్థానిక బిజెపి నాయకులు గజ్జెల్లి సంతోష్,భూపాల్ రెడ్డి,పావని రెడ్డి,వినీత్ రెడ్డి లతో కలిసి చేసిన పోరాట ఫలితంగా వాటర్ బోర్డు అధికారులు మంచినీటి పైపులైన్లను ఏర్పాటు చేయడం జరిగింది. పైపులైన్ పనుల అనంతరం నిర్వహించాల్సిన రోడ్ పనులను,ట్రెంచ్ బ్యాక్‌ఫిల్లింగ్, సర్ఫేస్ లెవెలింగ్ పనులు పూర్తి చేయకపోవడం వల్ల కాలనీలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే ఇప్పటికీ నీటి సరఫరా ప్రారంభం కాలేదని పైపులైన్ పనుల కోసం తవ్విన రోడ్లను పునరుద్ధరించకుండా వదిలేయడం వల్ల ప్రజలు ముఖ్యంగా వృద్ధులు మహిళలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతూ, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికుల విన్నపం మేరకు బాచుపల్లి బిజెపి అధ్యక్షులు ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులు గజ్జలి సంతోష్ కుమార్, భూపాల్ రెడ్డి, స్థానికులతో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని జలమండలి





జీఎం,డీజీఎం ను కలిసి సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన అధికారులు కాంట్రాక్టర్‌తో మాట్లాడి,రేపు సమస్య ఉన్న ప్రాంతాన్ని స్వయంగా సందర్శించి వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
సాయి నగర్ ప్రాంతానికి దశాబ్దాలుగా సరైన తాగునీరు, డ్రైనేజీ, మెరుగైన రోడ్లు లేవని, పేదల కాలనీలను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రసాద్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి జలమండలి కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రాజు, గజ్జెల్లి సంతోష్ కుమార్,భూపాల్ రెడ్డి పాల్గొన్నారు..

# తాళం దాచిన చోటే దొంగకు దొరికింది !

### జగద్గిరిగుట్టలో 14 తులాల బంగారం అపహరణ.. నిందితుడి అరెస్టు

బయటకు వెళ్తూ ఇంటి తాళం చెవిని దాచిన చోటే దొంగకు దొరకడంతో.. పని సులువైందనుకున్నాడో దొంగ. అదను చూసి ఇంట్లోకి ప్రవేశించి 14 తులాల బంగారు ఆభరణాలను దోచి ఉడాయించాడు. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండలో వెలుగుచూసింది. జగద్గిరిగుట్ట డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీకి చెందిన రేకపల్లి లక్ష్మి (63) ఈ నెల 23న సాయంత్రం 4.30 గంటల సమయంలో ఇంటికి తాళం వేశారు. ఆ తాళం చెవిని తలుపు పక్కనే ఉన్న డ్రమ్ కింద దాచి బయటకు వెళ్లారు. అయితే ఆమె తాళం దాస్తున్న విషయాన్ని అదే కాలనీకి చెందిన పత్రో శంకర్ (36) గమనించాడు. ఆమె వెళ్లగానే నిందితుడు డ్రమ్ కింద ఉన్న తాళంతో తలుపులు తీసి లోపలికి ప్రవేశించాడు. టీవీ టేబుల్‌పైనే ఉన్న అల్మారా తాళం చెవులతో లాకర్‌ను తెరిచి అందులోని సుమారు 14 తులాల బంగారు నగలను దొంగిలించి పరారయ్యాడు.

పోలీసుల వేట.. నిందితుడి అరెస్టు

అదే రోజు (ఈ నెల 23న) సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్న లక్ష్మి దంపతులు, అల్మారా తెరిచి ఉండటం చూసి ఆందోళన చెందారు.




నగలు పోయినట్లు గుర్తించి వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు, సాంకేతిక ఆధారాల లతో నిందితుడు పత్రో శంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు దొంగతనం విషయమై అంగీకరించాడు. అతని వద్ద నుంచి ఒక బంగారు హారం, నల్లపూసల గొలుసు, మూడు పొరల గొలుసు, లాకెట్ ఉన్న గొలుసు, నాలుగు ఉంగరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

పోలీసుల సూచనలు..

తాళం చెవులను డోర్ మ్యాట్ల కింద, షూ రాక్‌లలో, కిటికీల సందుల్లో లేదా డ్రమ్ముల వెనుక దాచవద్దని పోలీసులు సూచిస్తున్నారు.

# పచ్చ బంగారం గురించి తెలుసా?

# రైతులకు కోట్ల ఆదాయం ఇచ్చే కల్పవృక్షం!

మహోగని చెట్ల పెంపకం ఒక అద్భుతమైన 'గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్'. స్టాక్ మార్కెట్ లేదా సంప్రదాయ వ్యవసాయంతో పోలిస్తే, ఇది తక్కువ రిస్క్‌తో కోట్లలో లాభాలు తెస్తుంది. మీ ఖాళీ భూమిలో మహోగని నాటడం ద్వారా మీ భవిష్యత్ తరానికి ఆర్థిక భద్రతను అందించవచ్చు. సాంప్రదాయ వ్యవసాయం, ప్రమాదకర స్టాక్ మార్కెట్ మధ్య.. రిస్క్ చాలా తక్కువగా, కోట్లలో లాభం వచ్చే మార్గం ఒకటి ఉంది. అదే 'మహోగని' చెట్ల పెంపకం. దీనిని నేటి కాలంలో గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్ అని అంటున్నారు. మీకు కొంచెం ఖాళీ భూమి ఉంటే, అక్కడ మహోగని నాటడం ద్వారా మీరు మీ భవిష్యత్ తరానికి పెద్ద బ్యాంక్ బ్యాలెన్స్‌ను సిద్ధం చేసుకోవచ్చు.

ఇది చెక్క కాదు.. 'పచ్చ బంగారం'!

మహోగని దాని విలువైన ఎర్రటి–గోధుమ రంగు కలపకు ప్రసిద్ధి చెందింది. ఇది చాలా బలంగా మెరిసేదిగా, నీటికి నిరోధకతను కలిగి ఉంటుంది. ఇది సాధారణంగా నౌకానిర్మాణం, సంగీత వాయిద్యాలు (గిటార్లు, పియానోలు), ప్రీమియం ఫర్నిచర్‌లో ఉపయోగించబడుతుంది.

అంతర్జాతీయ మార్కెట్‌లో దీనికి ఉన్న భారీ డిమాండ్ కారణంగా దీనిని 'కింగ్ ఆఫ్ వుడ్స్' అని పిలుస్తారు. ఒక ఎకరం నుండి ఎంత ఆదాయం వస్తుందో ఇప్పుడు చూద్దాం.. ఒక ఎకరం భూమిలో సుమారు 400 నుండి 500 మహోగని చెట్లను నాటవచ్చు. ఈ చెట్లు 12 నుండి 15 సంవత్సరాలలో పూర్తిగా పరిపక్వం చెందుతాయి.






ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం.. పూర్తయిన చెట్టు కలపను సులభంగా రూ.40 నుండి 50 వేలకు అమ్మవచ్చు. మీరు 500 చెట్లను నాటితే, 15 సంవత్సరాల తర్వాత మీ మొత్తం సంపాదన దాదాపు రూ.2 కోట్లు కావచ్చు. కలప మాత్రమే కాదు, విత్తనాలు, ఆకులు కూడా విలువైనవే. మహోగని ప్రత్యేకత ఏమిటంటే దానిలోని ప్రతి భాగం క్రియాత్మకంగా ఉంటుంది. దీని విత్తనాలను మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులకు ఔషధం తయారు చేయడానికి ఉపయోగిస్తారు.

సహజ పురుగుమందులను దీని ఆకుల నుండి తయారు చేస్తారు. అంటే కలపను విక్రయించడానికి ముందే, మీరు దాని విత్తనాలను అమ్మడం ద్వారా ప్రతి సంవత్సరం అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. ఈ చెట్టుకు ఎక్కువ నీరు లేదా ఎరువులు అవసరం లేదు, వ్యాధులకు కూడా తక్కువ అవకాశం ఉంది. మార్కెట్ హెచ్చుతగ్గులకు భయపడవద్దు, కాలక్రమేణా కలప ధర పెరుగుతుంది. మొదటి 5–6 సంవత్సరాలు, చెట్ల మధ్య ఖాళీ స్థలంలో చిక్కుళ్ళు, కూరగాయలు లేదా ఔషధ మొక్కలను నాటడం ద్వారా మీరు క్రమం తప్పకుండా ఆదాయం పొందవచ్చు. ఈ చెట్టు కార్బన్‌ను గ్రహించడంలో నైపుణ్యం కలిగి ఉంటుంది, ఇది మీ నేల మరియు పర్యావరణం సారాన్ని మెరుగుపరుస్తుంది.

### ధ్రువీకరణ


16. Date on which the pupil actually left that School — 23.04.1996
17. Date on which application for Transfer Certificate was made on behalf of the pupil by his/her Parent or Guardian. — Dt: 24-01-2006.
18. Date of the Transfer Certificate — 24-01-06.
19. CONDUCT — Good
20. Attendance in the class of leaving Number of days present — 206 Days
1. Total number of working days — 221 Days
2. Signature of the head of the school

బోట్ల మహేందర్ తండ్రి పాండు నివాసం గాగిలాపూర్ గండి మైసమ్మ దుండిగల్ మున్సిపల్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వాస్తవ్యుడైన నేను మేడ్చల్ జిల్లా పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నందు 2002–03 పదవ తరగతిలో విద్యను అభ్యసించాను కొన్ని అనివార్య కారణాల వల్ల చిన్నచిన్న తప్పులతో నా పేరు ప్రచురణకు వచ్చింది ఆ తప్పులన్నిటిని సరిచేసి చదువుకున్న సర్టిఫికెట్ ఆధారంగా నా పేరును ధ్రువీకరణ చేసి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జరిగిన అవకతవకలను సరిచేయాలని విజ్ఞప్తి చేస్తా ఉన్నారు

### రెండు నెలల పాపకు సావుకు కరుణమైన వాళ్ళు ఎవరైనా వదిలిపెట్టదు దళిత సంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపకుడు బండి అజయ్.




. రెండు నెలల పాప సావుకు కారణమైన అగ్రకులస్తులను వెంటనే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేస్తున్నారు ఇలాంటి దాడులు పూర్ణవాతం కాకుండా చర్యలు తీసుకోవాలని రాజకీయ నాయకులను కోరుతున్నారు ఈ రోజుల్లో కూడా కుల వ్యవస్థ ఏంటి అంతరిక్షంలోకి రాకెట్ పంపుతున్నఈ రోజుల్లో కుల వ్యవస్థలు ఎందుకు అవసరమా అంటూ పలువురు వాపోతున్నారు.

## సమ్మర్ వేళ ప్రజలకు షాక్.. మరింత ఖరీదు కానున్న ఏసీలు.. ఒకేసారి ఎంత పెరుగుతాయంటే..?

సమ్మర్ వచ్చేస్తుంది. ఇప్పటినుంచే ఎండ ప్రభావం మొదలైంది. పగటిపూట ఉష్ణోగ్రతల్లో కాస్త పెరుగుదల నమోదవుతోంది. ఏప్రిల్ నుంచి ఎండలు దంచికొట్టనున్నాయి. ఈ క్రమంలో ఏసీల వినియోగం పెరగనుండగా.. వీటి ధరలు కూడా భారీగా పెరగనన్నాయి. ఇందుకు కారణాలు ఏంటి అనే విషయాలు ఇందులో చూద్దాం. ఎండాకాలం మొదలైపోయింది. పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమక్రమంగా పెరుగుతున్నాయి. ఎండ ప్రభావం కూడా ఎక్కువగా ఉండటంతో పాటు ఉక్కబోత కూడా మొదలవుతోంది. సమ్మర్ వచ్చేస్తుండటంతో ఏసీల వినియోగం ఇళ్లల్లో పెరగనుంది. ఇక ఉక్కబోత, ఎండ వేడి నుంచి తప్పించుకునేందుకు ఏసీలు కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపించనున్నారు. దీంతో సమ్మర్‌లో ఏసీల విక్రయాలు భారీగా పెరుగుతూనే ఉంటాయి. ఎండాకాలం వచ్చిందంటే చాలు.. ఏసీల సేల్స్ ఒక్కసారిగా పెరుగుతూ ఉంటాయి. ఎండాకాలం మొదలవ్వడంతో ఇప్పటినుంచే ఇంట్లోకి ఏసీని కొనుగోలు చేసేందుకు చాలామంది ప్రణాళికలు వేసుకుంటున్నారు. ఇలాంటివారికి షాక్ తగలనుంది. ఏసీల ధరలు భారీగా పెరగనన్నాయని తెలుస్తోంది.

ఎంత పెరుగుతాయంటే..?

ఏసీల ధరలు 15 శాతం పెరిగే అవకాశాలున్నాయి. దీనికి కారణం ఏసీల తయారీకి ఉపయోగించే వస్తువుల ధరలు పెరగడమే. ఏసీల తయారీకి వినియోగించే రాగి, అల్యూమినియం ఖర్చులు భారీగా పెరిగాయి. అంతేకాకుండా ఇతర మెటీరియల్ ఖర్చులు కూడా పెరిగాయి. దీంతో ఏసీల ధరలను పెంచేందుకు కంపెనీలు సిద్ధమవుతున్నాయి. దాదాపు 5 శాతం నుంచి 15 శాతం వరకు ధరలు పెరగనున్నట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. మెటీరియల్ ఖర్చులు, సామర్థ్య ప్రమాణాలు పెరుగుతుండటంతో ధరలను పెంచాల్సి వస్తోందని తయారీ కంపెనీలు చెబుతున్నాయి. త్వరలోనే ఏసీ ధరలు పెరుగుతాయని అంటున్నారు. ఈ ఎండాకాలం సీజన్‌లోనే పెంచిన ధరలు అమల్లోకి రానున్నాయి. దీంతో ఏసీ కొనాలంటే మరింత ఖరీదు కానుంది.

పెరగనున్న డిమాండ్

ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఎండలు విపరీతంగా ఉంటాయి. దీని వల్ల ఇళ్లు, ఆఫీసుల్లో ఏసీలు, ఫ్యాన్లు, డెజర్ట్ కూలర్లు వంటి వాడకం ఎక్కువగా ఉంటుంది. దీంతో వల్ల వీటిని ఎక్కువగా కొనుగోలు చేస్తూ ఉంటారు. ఈ డిమాండ్ కారణంగా వాటి ధరలు పెరగనున్నాయి. కాగా వేసవి కాలం వస్తుండటంతో కంపెనీలు అప్‌గ్రేడ్ వెర్షన్ ఏసీలు, కూలర్లను మార్కెట్లోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. టాటా గ్రూప్‌కు చెందిన వోల్టాస్ ఏసీ ఎనేబుల్డ్ వెర్టిస్ స్ప్లిట్ ఏసీ సిరీస్‌ను మార్కెట్లోకి తీసుకురానుంది. స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఇది పనిచేస్తుంది. అంటే రిమోట్‌లో టెంపరేచర్‌ను మనం సెట్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఉన్న వాస్తవ గది టెంపరేచర్ ఆధారంగా అదే ఆటోమేటిక్‌గా సెట్ చేస్తూ ఉంటుంది. దీని వల్ల ప్రతీసారి వినియోగదారులు పెంచుకోవడం లేదా తగ్గించుకోవడం లాంటివి చేయాల్సిన పని తప్పుతుంది. దీని వల్ల కరెంట్ కూడా ఆదా అవుతుంది. అలాగే మిగతా కంపెనీలు కూడా ఏఐ ఆధారిత సిస్టమ్ ఆధారంగా పనిచేసే ఏసీలను లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాయి.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹1,60,750.00 | ₹1,62,750.00 |
| ముంబయి | ₹1,59,785.00 | ₹1,58,785.00 |
| న్యూఢిల్లీ | ₹1,59,895.00 | ₹1,58,895.00 |



## రైల్వేశాఖ పార్శిల్ సేవలు.. ఈ ఒక్క యాప్ మీ ఫోన్‌లో ఉంటే చాలు.. ఇంటి వద్ద నుంచే బుకింగ్..




ఇకపై రైళ్ల ద్వారా సులువుగా పార్శిళ్లు పంపించుకోవచ్చు. ఈ మేరకు ఒక మొబైల్ యాప్‌ను దక్షిణ మధ్య రైల్వే అందుబాటులోకి తెచ్చింది. ఈ ఒక్క యాప్ ద్వారా మీరు వేగంగా సులువుగా పార్శిళ్లు ఒక ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి పంపించుకోవచ్చు. ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే భారీ శుభవార్త అందించింది. కొత్తగా రైల్ పార్శిల్ బుకింగ్ యాప్‌ను బుధవారం ప్రారంభించింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని రైల్ నిలయంలో జరిగిన కార్యక్రమంలో యాప్‌ను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ కుమార్ శ్రీవాత్సవ లాంచ్ చేశారు. హైదరాబాద్ రైల్వే డివిజన్ ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే ఈ యాప్‌ను తయారుచేసింది. దీంతో రైల్వే ప్రయాణికులకు కొత్త సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ఇక నుంచి లాజిస్టిక్ సేవలను కూడా ప్రజలు పొందవచ్చు. దీని ద్వారా తక్కువ ఖర్చుతో పార్శిళ్లు పంపించవచ్చు. అంతేకాకుండా పికప్ నుంచి డెలివరీ వరకు అన్నీ మొబైల్ యాప్ ద్వారానే సేవలు పొందవచ్చు.రైల్ పార్శిల్ సర్వీసులు ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, బెంగళూరు, చెన్నైలో అందుబాటులోకి వచ్చాయి. తొలుత హైదరాబాద్ డివిజన్‌లో దీనిని దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ డివిజన్‌లో పైలట్ ప్రాజెక్టుగా రైల్వేశాఖ ప్రారంభించింది. ఇది విజయవంతం కావడంతో ఇప్పుడు అధికారికంగా యాప్‌ను ప్రారంభించి మరిన్ని ప్రాంతాలకు పార్శిల్ సేవలను విస్తరించింది. దీని వల్ల ప్రజలు ఇంటి వద్ద నుంచే సులువుగా తమ పార్శిల్స్ రైళ్ల ద్వారా పంపించుకోవచ్చు. యాప్ ద్వారా పార్శిల్ బుకింగ్ చేసుకోవడంతో పాటు డెలివరీ అయ్యే వరకు ట్రాక్ చేసుకోవచ్చు.ఇక వ్యాపారులు కూడా సులభంగా, వేగంగా పార్శిల్స్ తమ కస్టమర్లకు పంపించుకోవచ్చు. ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేకుండా మొబైల్ ద్వారా పికప్ కోసం బుకింగ్ చేసుకోవచ్చు. ఆ తర్వాత కస్టమర్‌కు అందిందా..? లేదా? అనేది ట్రాక్ చేసుకోవచ్చు. వన్ స్టాప్ వేదికగా ఈ యాప్ ఉండనుంది. ఇక పరిశ్రమలు, లాజిస్టిక్స్ పార్టనర్లను ఒకే వేదికపైకి తీసుకురావడానికి ఈ యాప్ ఉపగయోగపడుతుంది. అతి వేగంగా ట్రైన్ల ద్వారా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పార్శిళ్లు పంపించుకోవచ్చని, ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని రైల్వేశాఖ తెలిపింది.ఈ సందర్భంగా దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ .. విప్లవాత్మక రైల్ పార్శిల్ యాప్‌ను అమలు చేసిన మొదటి జోన్ గా దక్షిణ మధ్యరైల్వే కావడం చాలా గర్వకారణమని అన్నారు. పార్శిల్ వ్యాపారం భారతీయ రైల్వేలో ఇప్పటివరకు కొనసాగుతుందని, ఇప్పుడు డిజిటల్ పరివర్తన కొత్త యుగంలోకి ప్రవేశిస్తోందని ఆయన పేర్కొన్నారు. రైల్ పార్శిల్ యాప్ పార్శిల్ కార్యాలయాన్ని వినియోగదారుల వద్దకు తీసుకువస్తుందని, వివిధ ఫారాలను పూరించడం లేదా పొడవైన క్యూలలో నిలబడవలసిన అవసరాన్ని తొలగిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# వ్యాపారం

## భారత్‌కు అమెరికా షాక్..! వాటిపై ఏకంగా 125 శాతం టారిఫ్?



భారత్ అన్యాయమైన సబ్సిడీలను అందిస్తోందని ఆరోపిస్తూ, కొన్ని భారతీయ సౌర ఉత్పత్తుల దిగుమతులపై అమెరికా 125.87 శాతం సుంకాన్ని ప్రకటించింది. ఇండోనేషియా, లావోస్ నుండి దిగుమతి చేసుకున్న స్ఫటికాకార సిలికాన్ ఫోటోవోల్టాయిక్ కణాలపై, అవి మాడ్యూళ్లలో అసెంబుల్ చేయబడినా లేదా కాకపోయినా, అమెరికా వేర్వేరు సుంకాల రేట్లను ప్రకటించింది. అమెరికా ఆర్డర్ ప్రకారం ఫిబ్రవరి 24న భారత్, ఇండోనేషియా, లావో పీపుల్స్ డెమోక్రటిక్ రిపబ్లిక్ (లావోస్) నుండి స్ఫటికాకార సిలికాన్ ఫోటోవోల్టాయిక్ కణాల (సౌర ఘటాలు)కు సంబంధించి కౌంటర్‌వైలింగ్ సుంకాల దర్యాప్తులో యుఎస్ వాణిజ్య శాఖ తన ప్రాథమిక ఫలితాలను ప్రకటించింది. ఫిబ్రవరి 24 నుండి అన్ని దేశాలపై యుఎస్ పరిపాలన ప్రకటించిన 10 శాతం సుంకానికి ఈ సుంకాలు అదనంగా ఉన్నాయి. ఈ ఆర్డర్ ప్రకారం.. భారత్ నుండి యుఎస్‌కు సౌర దిగుమతులు 2022లో 83.8 మిలియన్ డాలర్ల నుండి 2024లో 792.6 మిలియన్ డాలర్లకు పెరిగాయి. వాయిదా వేయకపోతే, ఈ కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ (జఎఱ) దర్యాప్తులలో తుది నిర్ణయాలు జూలై 6న జారీ చేయబడతాయని ఆ ఉత్తర్వులో పేర్కొంది. భారత్, ఇండోనేషియా, లావోస్ నుండి సోలార్ సెల్‌లను కలిగి ఉన్న సమాంతర యాంటీ-డంపింగ్ డ్యూటీ దర్యాప్తును వాణిజ్య శాఖ కూడా నిర్వహిస్తోంది. సబ్సిడీ దిగుమతుల నుండి కంపెనీలను రక్షించడంలో సుంకాలు సహాయపడతాయి. దేశంలో పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహించడానికి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి భారత్ అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ రంగంలో సౌరశక్తి కీలక రంగంగా ఉద్భవించింది. భారత్ ప్రస్తుతం ప్రపంచంలో మూడవ అతిపెద్ద సౌరశక్తి ఉత్పత్తిదారు. అధికారిక ప్రకటన ప్రకారం, భారతదేశ సౌర తయారీ రంగంలో సౌర మాడ్యూల్స్, సోలార్ౖాం (ఫోటోవోల్టాయిక్) సెల్స్, ఇంగోట్స్, వేఫర్‌లు వంటి కీలక భాగాలు ఉన్నాయి. వీటిని దేశంలోనే ఉత్పత్తి చేయడం వల్ల దేశీయ ఆర్థిక వ్యవస్థకు మద్దతు లభిస్తుంది

# క్రీడలు

## శ్రీలంకపై ఘన విజయం.. సెమీఫైనల్‌కు కివీస్.. పాకిస్థాన్ ఔట్..?




పాకిస్థాన్‌కు ఇప్పటివరకు రెండు మ్యాచ్‌ల్లో కేవలం ఒకే ఒక్క పాయింట్ మాత్రమే ఉంది. అంతేకాకుండా నెట్ రన్ రేట్ -0.461గా ఉండడం వారి పరిస్థితిని మరింత బలహీనంగా చేస్తోంది. శ్రీలంకతో మిగిలిన చివరి మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలిచినా కూడా న్యూజిలాండ్ కంటే మెరుగైన నెట్ రన్ రేట్ సాధించడం కష్టమే. సూపర్-8 దశలో జరిగిన కీలక మ్యాచ్‌లో న్యూజిలాండ్ శ్రీలంకను భారీ తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరే తన అవకాశాలను మరింత బలపరిచింది. ఈ ఘన విజయం పాకిస్థాన్ పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది. గ్రూప్ బీ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ ముందుకు దూసుకెళ్లగా, పాకిస్థాన్ మూడో స్థానానికి జారింది. కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో ఫిబ్రవరి 25న జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో న్యూజిలాండ్ ముందుగా బ్యాటింగ్ చేసి శ్రీలంకకు 169 పరుగుల లక్ష్యాన్ని విధించింది. ప్రతిగా శ్రీలంక 20 ఓవర్లు ఆడినప్పటికీ లక్ష్యానికి చాలా దూరంగా నిలిచింది. న్యూజిలాండ్ బౌలర్లు శ్రీలంకను 107 పరుగులకే కట్టడి చేయడంతో కివీస్ 61 పరుగుల తేడాతో ఘన విజయం సాధించారు. ఈ ఫలితంతో శ్రీలంక సెమీఫైనల్ రేసు నుంచి నిష్క్రమించగా, పాకిస్థాన్ టోర్నీ నుంచి బయటపడే ప్రమాదం పెరిగింది.న్యూజిలాండ్ సెమీఫైనల్ ఆశలు మరింత బలంగాఈ మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్ గ్రూప్ బీ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉండేది. కానీ శ్రీలంకపై న్యూజిలాండ్ సాధించిన భారీ విజయం తర్వాత పాకిస్థాన్ మూడో స్థానానికి పడిపోయింది. సూపర్-8లో న్యూజిలాండ్‌కు పాకిస్థాన్‌తో జరిగిన తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. శ్రీలంకపై గెలిచిన రెండో మ్యాచ్‌తో న్యూజిలాండ్‌కు మొత్తం 3 పాయింట్లు వచ్చాయి. అంతేకాకుండా 3.050 నెట్ రన్ రేట్‌తో ఇతర జట్లపై స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించింది. పాకిస్థాన్ టీ20 వరల్డ్ కప్ నుంచి బయటపడే పరిస్థితి? పాకిస్థాన్‌కు ఇప్పటివరకు రెండు మ్యాచ్‌ల్లో కేవలం ఒకే ఒక్క పాయింట్ మాత్రమే ఉంది.

## జింబాబ్వేతో మ్యాచ్‌కు ముందు టీమిండియాకు గుడ్‌న్యూస్..




అభిషేక్ బ్యాటింగ్ పేలవంగా తయారైంది. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌ల్లో అతను కేవలం 15 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో సగటు 3.75, స్ట్రైక్ రేట్ 75గా నమోదయ్యాయి. అయితే అతని ప్రతిభకు ఇవి సరైన గణాంకాలు కాదని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.భారత స్టార్ బ్యాట్స్‌మన్ రింకు సింగ్ తన తండ్రి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మంగళవారం రాత్రి టీమిండియా క్యాంప్‌ను విడిచి ఇంటికి వెళ్లిపోయాడు. అయితే టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8 దశలో జింబాబ్వేతో జరిగే కీలక మ్యాచ్‌కు ముందు రింకు తిరిగి జట్టుతో చేరనున్నట్లు భారత బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్ బుధవారం స్పష్టం చేశారు.చెన్నైలో ఉన్న భారత జట్టు క్యాంప్‌ను వదిలి రింకు సింగ్ మంగళవారం సాయంత్రం ఇంటికి వెళ్లాడు. తన తండ్రి అనారోగ్యం తీవ్రంగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నాడు. అయితే ప్రీ-మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన సితాంశు కోటక్, రింకు బుధవారం సాయంత్రానికే తిరిగి జట్టులో చేరనున్నాడని వెల్లడించారు. గురువారం జరిగే జింబాబ్వే మ్యాచ్‌కు ముందు అతను అందుబాటులో ఉంటాడని తెలిపారు.రింకు సింగ్ తండ్రి స్టేజ్-4 లివర్ క్యాన్సర్‌తో బాధపడుతూ ప్రస్తుతం వెంటిలేటర్ సపోర్ట్‌పై ఉన్నారు. ఈ కారణంగానే రింకు అత్యవసరంగా ఇంటికి వెళ్లాల్సి వచ్చింది.ప్రీ-మ్యాచ్ మీడియా సమావేశంలో కోచ్ కోటక్ మాట్లాడుతూ, "రింకు తండ్రికి ఆరోగ్యం బాగోలేదు. అందుకే అతను ఇంటికి వెళ్లాడు. కానీ ఈరోజు సాయంత్రం తిరిగి జట్టుతో చేరతాడని అనుకుంటున్నాను," అని చెప్పారు.ఇక మరోవైపు, సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఘోర పరాజయం తర్వాత టీమిండియా తీవ్ర ఒత్తిడిలో ఉంది. టాప్ ఆర్డర్ వైఫల్యం, నెట్ రన్ రేట్ (-3.80) భారీగా పడిపోవడం వల్ల జింబాబ్వేతో జరిగే సూపర్-8 రెండో మ్యాచ్‌లో భారీ తేడాతో గెలవడం భారత్‌కు చాలా కీలకంగా మారింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించకపోతే సెమీఫైనల్ అవకాశాలు ప్రమాదంలో పడే పరిస్థితి ఉంది.ఈ వరల్డ్ కప్‌కు ముందు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మల అద్భుతమైన ప్రారంభాలతో భారత్ హోం సిరీస్‌లలో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌లపై ఆధిపత్యం చెలాయించింది. ప్రస్తుతం అభిషేక్ శర్మ కడుపు ఇన్ఫెక్షన్‌తో బాధపడడంతో అతని ఫామ్ తగ్గినట్లు కనిపిస్తోంది.

